## లక్నోపై చెన్నై ఘనవిజయం..




మానేరు **జనత**®

తెలుగు దినపత్రిక ఇది జనం గొంతుక

11.5.2026 సోమవారం Monday | సంపుటి (Volume): 11 సంచిక (Issue) : 15 | పేజీలు : 8 Pages : 8 | వెల : 2 | Published from : Karimnagar


సమస్య ఏదైనా
జనం కోసం జనతా..
ఇదే మా ఆహ్వానం
ప్రజలు, ప్రభుత్వానికి మధ్య వారధి మీడియా
ప్రజా సమస్యలను వెలికితీసి..
వాటి పరిష్కారానికి పునాది వేసేది మీడియా
మీ సమస్య ఏదైనా మీ తరుపున నిలబడి
అటు అధికారులను గానీ,ఇటు రాజకీయ నాయకులను గానీ
నిలదీస్తూ, నిజాన్ని నిగ్గు తేలుస్తుంది జనతా..
రండి..మీ కలాన్ని కదపండి..
మీ గళాన్ని వినిపించండి.
అందరం కలిసికట్టుగా..
"జనతా"తో కలిసి ప్రజా సమస్యలపై పోరాడుదాం..!!
మొక్కవోని దీక్షతో పని చేద్దాం.. తగ్గేదేలే..!
జనం కోసం "జనతా"..

శ్రేయోభిలాషులు..
సంప్రదించాల్సిన మొబైల్ నంబర్.. 7989867251
- ఎడిటర్

# వికసిత్ తెలంగాణ బీజేపీ లక్ష్యం



## బెంగాల్ తరహాలోనే బీజేపీని ఆశీర్వదించండి

- అవినీతి, కుటుంబ పార్టీలకు ప్రజల్లో స్థానం లేదు
- బీఆర్ఎస్, కాంగ్రెస్లు రెండూ కుటుంబ పార్టీలే
- దేశంలో ఏకైక ప్రత్యామ్నాయం బీజేపీయే
- ఎక్కడ ఎన్నికలు జరిగినా అధికారం కోసం కాంగ్రెస్ మోసపూరిత హామీలు...
- అధికారంలోకి వచ్చాక తప్పించుకునే సాకులు వెతకటం ఆ పార్టీకి అలవాటే
- తెలంగాణలోనూ కాంగ్రెస్ అదే తీరు
- పరేడ్ గ్రౌండ్స్ బహిరంగ సభలో ప్రధాని మోడీ

**జనతా న్యూస్, హైదరాబాద్ :** దేశ వ్యాప్తంగా రాజకీయ ప్రక్షాళన జరుగుతోందని, అవినీతి పార్టీలు, వంశపారంపర్య పార్టీలను ప్రజలు తిరస్కరిస్తున్నారని ప్రధానమంత్రి నరేంద్రమోడీ తెలిపారు. ఇక తెలంగాణాలో వచ్చేది మా ప్రభుత్వమేనంటూ ధీమా వ్యక్తం చేశారు. దేశ భవిష్యత్తుకు, భద్రతకు బలమైన పునాదులు వేస్తూ.. దశాబ్దకాలానికి పైగా సుస్థిర పాలన కొనసాగిస్తున్న భారతీయ జనతా పార్టీకి ప్రజాదరణ పెరుగుతోందని అన్నారు. బీజేపీ జెండా కూడా ఎత్తలేని స్థితిలో ఉన్న పశ్చిమ బెంగాల్లో అధికారం సాధించామని, తెలంగాణాలో అధికారంలోకి రావడం పెద్ద కష్టమేమీ కాదని మిగతా 2 లో

**రేవంత్.. మాతో కలిసి నడవండి**

- రాజకీయాలకు అతీతంగా అభివృద్ధి చేస్తాం
- ఉద్యోగ భాండాగారంగా హైదరాబాద్ మహానగరం
- మాన్యుఫ్యాక్చరింగ్ పవర్ హౌస్గా సైబరాబాద్
- తెలంగాణ రైల్వే బడ్జెట్ను రూ.5,500 కోట్లకు పెంచాం
- రూ.50 వేల కోట్ల రైల్వే ప్రాజెక్టు పనులు సాగుతున్నాయి: ప్రధాని మోడీ



## మా ప్రాజెక్టులకు చేయూతనివ్వండి

- వికసిత్ భారత్ కలిసి నడుస్తాం
- రెండు గంటల సమయమిస్తే దూసుకుపోతున్నాం
- ఆర్థిక సుస్థిరత వైపు అడుగులేస్తున్నాం
- మా ప్రతిపాదనలన్నీ మీ ముందుంచుతాం
- ఫ్యూచర్ సిటీ, మెట్రో, డ్రై పోర్ట్, మూసీ పునరుజ్జీవనానికి సహకరించండి: ప్రధాని మోడీకి సీఎం రేవంత్ వినతి

దేశ పురోభివృద్ధిలో తెలంగాణ రాష్ట్రం కీలక భాగస్వామ్య పాత్ర పోషిస్తోందనీ, కేవలం గుజరాత్తో పాటు ఉత్తరాది రాష్ట్రాలకే కాదు, తెలంగాణపైనా పెద్దమనసు చూపాలని రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి 'మోడీజీ.. దిల్ బడావో' అంటూ విజ్ఞప్తి చేశారు. కొత్తగా ఏర్పడిన రాష్ట్రంలో అనేక సమస్యలు చుట్టుముట్టి ఉన్నప్పటికీ, ఆర్థిక సుస్థిరత వైపు అడుగులు వేస్తున్నామని పేర్కొన్నారు. తాము చేపడుతున్న అభివృద్ధి ప్రాజెక్టులకు సహకరించాల్సిందిగా కోరారు. ప్రధాని నరేంద్రమోడీ హైదరాబాద్ పర్యటనలో భాగంగా ఆదివారం హెచ్ఐసీసీ వేదికగా జరిగిన పలు అభివృద్ధి కార్యక్రమాల ప్రారంభోత్సవ సభలో సీఎం రేవంత్ ప్రసంగించారు.

## కేరళ సీఎంగా కేసీ!

- వేణుగోపాల్ వైపు రాహుల్ మొగ్గు!
- హస్తినలో రహస్య భేటీ.. ఖర్గేకు సందేశం
- మెజార్టీ ఎమ్మెల్యేల మద్దతు కేసీ వేణుగోపాల్కే
- కుర్చీ కోసం సతీషన్, చెన్నితాల పోటీ
- సీఎం ఎంపిక సస్పెన్స్.. కాంగ్రెస్ వర్గాల్లో ఉత్కంఠ

.. వివరాలు 4లో

## సముద్రంలోకి ఇరాన్ చమురు

- రోజుకు మూడు మిలియన్ బ్యారెళ్లు వెలికితీత
- హోర్ముజ్ బ్లాకేడ్తో నిలిచిన రవాణా
- నిల్వ చేసుకునే సదుపాయం లేక ఇబ్బందులు
- ఖర్గ్ ద్వీపం వద్ద సముద్ర జలాల్లో పారబోత

.. వివరాలు 4లో



## కన్నీళ్లు పెట్టుకున్నా కనికరం చూపరే..

- కాంగ్రెస్ వాళ్లే కలెక్టరేట్ల ముందు ధర్నాలు చేస్తుండ్రు
- వడ్ల కొనుగోళ్లపై సీఎం, మంత్రులకు పట్టింపే లేదు
- సివిల్ సప్లైస్ కార్పొరేషన్ అవినీతి వల్లే రైతులు బలి
- బీఆర్ఎస్ శాసనసభ పక్ష ఉపనేత హరీష్ రావు

03 కొనుగోలు కేంద్రాల్లో రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, పంటలను కొనుగోలు చేయాలని కన్నీరు పెట్టుకుంటున్నారా ష్ట ప్రభుత్వం పట్టించుకోవడం లేదని బీఆర్ఎస్ శాసనసభ పక్ష ఉపనేత టి.హరీష్ రావు అన్నారు.

## వికారాబాద్ జిల్లాలో మావోయిస్టుల కలకలం!

మహిళతోపాటు నలుగురిని అదుపులోకి తీసుకున్న పోలీసులు 03

- గడ్చిరోలి నుంచి తాండూరుకు మకాం..
- రైల్వే కూలీలుగా అవతారం
- మహారాష్ట్ర, తెలంగాణ పోలీసుల జాయింట్ ఆపరేషన్
- రుక్మాపూర్ స్టేషన్ వద్ద పట్టివేత



# విజయ్ అనే నేను..!

## తమిళనాడు సీఎంగా దళపతి

- పవర్ నేనే.. పవర్ సెంటర్ నేనే
- నా ప్రభుత్వంలో వేరే పవర్ సెంటర్లు ఉండవు
- నేను మీ వాడిని.. అందరి వాడిని
- గత ప్రభుత్వం ఖజానా ఖాళీ చేసింది
- ప్రజల సొమ్ములో పైసా తాకను
- ప్రభుత్వంలో ప్రతీది బహిరంగమే
- సరికొత్త ఆరంభానికి ఇది నాంది
- నా సోదరుడు రాహుల్ గాంధీ
- యువత, అనుభవం కలబోతగా 9 మంది మంత్రులు
- వందేమాతరం పూర్తి ప్రత్యేక ఆకర్షణగా త్రిష
- విజయ్కు ప్రధాని మోడీ, రాహుల్, స్టాలిన్ అభినందనలు
- భార్యా పిల్లలు గైర్హాజరు
- తిరుచ్చి ఈస్ట్ సీటుకు విజయ్ రాజీనామా




కొత్త ప్రభుత్వంలో పవర్ నేనే.. పవర్ సెంటర్ నేనే అని తమిళనాడు కొత్త సీఎం విజయ్ స్పష్టం చేశారు. టీవీకే అధ్యక్షుడు విజయ్ ఆదివారం తమిళనాడు ముఖ్యమంత్రిగా ప్రమాణం చేశారు. చెన్నైలోని నెహ్రూ స్టేడియంలో ఉదయం పది గంటలకు జరిగిన ఈ కార్యక్రమంలో రాష్ట్ర గవర్నర్ రాజేంద్ర విశ్వనాథ్ అర్లేకర్ విజయ్ ప్రమాణం చేయించారు. తమిళగ వెట్రి కళగం పార్టీ 107 సీట్లు గెల్చుకుని, కాంగ్రెస్, వీసీకె, సిపిఐ, సిపిఎం వంటి మిత్రపక్షాల మద్దతుతో ప్రభుత్వం ఏర్పాటు చేసింది.

# తెలంగాణలో మార్పు ఇక్కడి నుంచే మొదలు

## రాష్ట్రంలో రాబోయేది బీజేపీ ప్రభుత్వమే

## బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు ఎన్.రాంచందర్ రావు



**హైదరాబాద్ :** సికింద్రాబాద్ పరేడ్ గ్రౌండ్లో నిర్వహించి న భారీ బహిరంగ సభతెలంగాణ రాజ కీయాల్లో పెను మార్పునకు సంకేత మని బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు ఎన్. రాంచందర్ రావు స్పష్టం చేశారు. మూడోసారి ప్రధానమంత్రిగా బాధ్య తలు చేపట్టిన తర్వాత తొలిసారిగా తెలంగాణకు వచ్చిన నరేంద్ర మోడీకి రాష్ట్ర ప్రజలు బ్రహ్మరథం పట్టారని ఆయన కొనియాడారు. సభా ప్రాంగణంలో ఉన్న జనసందోహం కంటే రెట్టింపు సంఖ్యలో ప్రజలు బయట వేచి చూడటం ప్రధానిపై ఉన్న అపారమైన అభిమా నానికి నిదర్శనమని, ఈ భారీ స్పందన రాబోయే రోజుల్లో రాష్ట్రంలో బీజేపీ అధికా రంలోకి రాబోతుందనే విషయాన్ని స్పష్టం చేస్తోందని ధీమా వ్యక్తం చేశారు. ప్రధా ని మోడీకి, తెలంగాణకు మధ్య విడదీయలేని ప్రత్యేక అనుబంధం ఉందని రాం చందర్ రావు గుర్తు చేశారు. నిజాం పాలన నుంచి హైదరాబాద్ రాష్ట్రం విముక్తి పొం ది భారతదేశంలో విలీనమైన చారిత్రాత్మక రోజైన సెప్టెంబర్ 17వ తేదీనే ప్రధాని మోడీ జన్మదినం కావడం విశేషమన్నారు. కేవలం రాజకీయాలకే పరిమితం కాకుం డా. రాష్ట్ర అభివృద్ధి కోసం రూ.9,700 కోట్ల విలువైన ప్రాజెక్టులను జాతికి అంకితం చేసినందుకు తెలంగాణ ప్రజల తరఫున ఆయన ప్రధానికి కృతజ్ఞతలు తెలిపారు. ప్రస్తుతం తెలంగాణలో జరుగుతున్న పోరాటం కేవలం అధికారం కోసం కాదని, జాతిని విచ్ఛిన్నం చేసే శక్తులపై చేస్తున్న ధర్మపోరాటమని రాంచందర్ రావు అభి వర్ణించారు. సభకు తరలివచ్చిన లక్షలాది మంది కార్యకర్తలు, ప్రజల ఉత్సాహాన్ని చూస్తుంటే తెలంగాణలో బీజేపీ గెలుపు లుపు ఖాయమనిపిస్తోందని అన్నారు. ప్రధాని మోడీ సంకల్పంతో తెలంగాణను అభివృద్ధి పథంలో నిలిపేందుకు ప్రతి కార్యకర్త నడుం బిగించాలని ఆయన కోరారు.

# బెంగాల్ తర్వాత మా లక్ష్యం తెలంగాణే

## తెలంగాణపై మోడీకి ఉన్న ప్రేమ రేవంత్రెడ్డి లేదు : కేంద్రమంత్రి బండి సంజయ్



**హైదరాబాద్ :** వచ్చే ఎన్నికల్లో తెలంగాణలో బీజేపీ జెండా ఎగరడం ఖాయమని, బెంగాల్ తర హాలోనే ఇక్కడ కూడా అధికారంలోకి వస్తామని కేంద్ర మంత్రి బండి సం జయ్ కుమార్ ధీమా వ్యక్తం చేశారు. ఆదివారం సికింద్రాబాద్ పరేడ్ గ్రౌం డ్స్లో నిర్వహించిన బహిరంగ సభలో ఆయన ప్రసంగిస్తూ.. బీజేపీ కార్య కర్తల పోరాటాల వల్లే గతంలో గడీలు బద్దలయ్యాయని, వారి త్యాగాలను వృథా పోనివ్వబోమని స్పష్టం చేశారు. ప్రధాని మోడీ ఢిల్లీ నుంచి తెలంగాణ అభివృద్ధి కోసం నిధుల వరద పారిస్తుంటే, రాష్ట్రం లోని కాంగ్రెస్ ప్రభుత్వం మాత్రం ఇక్కడి సొమ్మును ఢిల్లీకి మూటలు కడుతోందని బండి సంజయ్ ఆరోపించారు. మోదీ రూ.12 లక్షల కోట్లు ఇస్తే.. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాత్రం తెలంగాణ ప్రజల చేతికి చిప్ప ఇచ్చారని విమర్శించారు. హిం దీ మాట్లాడే మోడీకి తెలంగాణపై ఉన్న ప్రేమ, తెలుగు వాడైన రేవంత్ రెడ్డికి లేదని మండిపడ్డారు. తాను ఆస్తులు చూసుకుని వచ్చిన నాయకుడిని కాదని, ఆర్ఎస్ఎస్ క్రమశిక్షణలో, మోడీ శిష్యరికంలో పెరిగిన కార్యకర్తనని బండి సంజయ్ పేర్కొ న్నారు. అవినీతి, కుటుంబ పార్టీలను తరిమికొట్టేందుకు బీజేపీ శ్రేణులు సిద్ధంగా ఉండాలని పిలుపునిచ్చారు. వచ్చే ఎన్నికల్లో మోదీ నాయకత్వంలో తెలంగాణలో బీజేపీ ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసి తీరుతామని, ఏ కుట్రలు చేసినా వెనక్కి తగ్గే ప్రసక్తే లేదని ఆయన స్పష్టం చేశారు.

# గ్యారంటీలు గాలికి.. నిధులు ఢిల్లీకి!

## కుటుంబ పాలనలో తెలంగాణ బందీ

## రాష్ట్రంలో రాబోయేది బీజేపీ ప్రభుత్వమే : కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి



**హైదరాబాద :** తెలంగాణ గత పదేళ్లుగా కేసీఆర్ కుటుంబ పాలనలో, ప్రస్తుతం సోనియా గాంధీ కుటుంబ ఆధీనంలోని కాంగ్రెస్ చేతి లో బందీగా మారిందని కేంద్ర బొగ్గు, గనుల శాఖ మంత్రి జి. కిషన్ రెడ్డి తీవ్రస్థాయిలో విమర్శించారు. కుటు ంబ, అవినీతి రాజకీయాల నుంచి రాష్ట్రాన్ని కాపాడుకోవాల్సిన బాధ్యత తెలంగాణ ప్రజలపై ఉ ందని ఆయన పిలుపు నిచ్చారు. ఆదివారం సికింద్రాబాద్ పరేడ్ గ్రౌండ్లోనిభారీ బహిరంగసభలో ఆయ న మాట్లాడారు. రాష్ట్రంలో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన ఆరు గ్యారంటీలను అమలు చేయకుండా గాలికొదిలేసిందని మండిపడ్డారు. ప్రజా సంక్షేమాన్ని విస్మరించి, రాష్ట్ర నిధులను ఢిల్లీకి చేరవేయడమే రేవంత్ రెడ్డి సర్కార్ పనిగా పెట్టుకుందని ఆరోపించారు. రాష్ట్ర ప్రభుత్వం గొప్పగా చెప్పుకుంటు న్న సన్నబియ్యం పథకానికి కూడా కేంద్ర ప్రభుత్వమే 80 శాతం నిధులు అంది స్తోందని ఆయన వెల్లడించారు. కేంద్రం తెలంగాణ అభివృద్ధికి వేల కోట్ల రూపాయ లు కేటాయిస్తున్నప్పటికీ, కాంగ్రెస్ నేతలు కేవలం రాజకీయ ఉనికి కోసం తప్పుడు ఆరోపణలు చేస్తున్నారని విమర్శించారు. రాష్ట్రంలో జాతీయ రహదారుల అభివృద్ధి కోసం మోడీ ప్రభుత్వం ఏకంగా రూ.1.85 లక్షల కోట్లు మంజూరు చేసిందని తెలి పారు. తాము ఏ హామీ ఇచ్చినా తప్పకుండా అమలు చేస్తామని కిషన్ రెడ్డి భరోసా ఇచ్చారు. అందుకే దేశ ప్రజలు వరుసగా మూడుసార్లు బీజేపీకి అధికారాన్ని కట్టబెట్టారని, ప్రస్తుతం దేశంలోని 21 రాష్ట్రాల్లో బీజేపీ ప్రభుత్వాలే ఉన్నాయని గుర్తు చేశారు. గత పార్లమెంట్ ఎన్నికల్లో తెలంగాణ ప్రజలు ఎనిమిది ఎంపీ స్థానాలను బీజేపీకి అందించారని, ఇదే ఊపుతో రానున్న రోజుల్లో రాష్ట్రంలో బీజేపీ అధికారం లోకి రావడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు.


# వికసిత్ తెలంగాణ.. బీజేపీ లక్ష్యం

మొదటి పేజీ తరువాయి

పేర్కొన్నారు. ఇక బీజేపీ లక్ష్యం "వికసిత్ తెలంగాణ" అని స్పష్టం చేశారు. ఆదివారం సాయంత్రం సికింద్రాబాద్లోని పరేడ్ గ్రౌండ్స్ లో బీజేపీ నిర్వహించిన భారీ బహిరంగ సభకు నరేంద్ర మోడీ ముఖ్య అతిధిగా హాజరయ్యారు. దేశ భవిష్యత్తు, అభివృద్ధి ప్రణాళిక, రాజకీయాలపై సుమారు 52 నిమిషాల పాటు ప్రసంగించారు. ఆ సందర్భంగా మోడీ మాట్లాడుతూ.. కేడర్ బలంగా ఉన్న తెలంగాణాలో క్షేత్రస్థాయి వరకూ దూసుకెళ్లేలా నాయకత్వం దృష్టి కేంద్రీకరించాలని, పటిష్టమైన ప్రణాళికలతో ముందడుగు వేస్తే సునాయాసంగా అధికారంలోకి రావొచ్చని అయన ధీమా వ్యక్తం చేశారు. పశ్చిమ బెంగాల్ లో బీజేపీ పార్టీ తొలిసారి అద్భుత విజయం సాధించిందని, తెలంగాణలోనూ బెంగాల్ పరిస్థితులు కనిపిస్తున్నాయని ప్రధాని అన్నారు. సభలో ఉన్న కార్యకర్తల ఉత్సాహం చూస్తుంటే తెలంగాణలోనూ అధికారంలోకి వస్తామనే గట్టి నమ్మకం కలిగిందని సంతోషం వ్యక్తం చేశారు. తెలంగాణ ప్రజలు బీజేపీ పాలన కోరుకుంటు న్నారని అన్నారు.

"బీజేపీ అనుసరిస్తున్న సుపరిపాలనతోనే దేశ ప్రజలు అన్న భావన వ్యక్తమవు తూ బీజేపీని ఆదరిస్తున్నారు. "అబ్కీ బార్ తెలంగాణ మే బీజేపీ సర్కార్". అసోంలో మూడోసారి అధికారంలోకి వచ్చాం. కాంగ్రెస్ ఎక్కడ అధికారంలో ఉంటే అక్కడ అవినీతే. బెంగాల్ ప్రజలు టీఎంసీ, లెఫ్ట్ పార్టీలను తిరస్కరించారు. మమత నియం తృత్వాన్ని బెంగాల్ ప్రజలు ఎదిరించారు. దేశవ్యాప్తంగా అన్ని రాష్ట్రాల్లో బీజేపీ విస్తరి స్తోంది. కుటుంబ పాలన, వారసత్వ రాజకీయాలు కాదు.. విశ్వాస రాజకీయాలను ప్రజలు నమ్ముతున్నారు. పదేళ్ల క్రితం బెంగాల్లో ముగ్గురు ఎమ్మెల్యేలే ఉన్నారు. ఇప్పుడు 200 మందికి పైగా ఎమ్మెల్యేలు ఉన్నారు. ఒకప్పుడు బీజేపీకి రెండే ఎంపీ సీట్లు ఉండేవి. అందులో ఒకరు తెలంగాణ వ్యక్తి. తెలంగాణకు వేల కోట్లనిధులు ఇస్తున్నాం. జహీరాబాద్లో ఇండస్ట్రియల్ కారిడార్ ఏర్పాటు చేస్తున్నాం. కాంగ్రెస్, బీఆర్ఎస్ పాలనను తెలంగాణ ప్రజలు నమ్మడం లేదు. హైదరాబాద్ను అన్ని రకాలుగా కేంద్రం అభివృద్ధి చేస్తోంది" అని ప్రధాని మోడీ పేర్కొన్నారు.

కార్యకర్తలారా.. ఇక లక్ష్యం వైపు దూసుకెళ్లండి అంటూ తెలంగాణాలోని బీజేపీ కేడర్కు ప్రధాని నరేంద్ర మోడీ పిలుపునిచ్చారు. అవినీతి పార్టీ, కుటుంబ పార్టీలకు ప్రజల్లో ఇక స్థానం లేదని ఆయన స్పష్టం చేశారు. దేశంలో మూడు రాష్ట్రాలకు మా త్రమే పరిమితమైన కాంగ్రెస్ పార్టీ అధినాయకత్వం అనుసరిస్తున్న విధానాలతో క్రమ క్రమంగా పతనమవుతూ వస్తోందని, ఈ పరిస్థితుల్లో దేశంలో ఏకైక ప్రత్యామ్నాయం బీజేపీయేనని ప్రధాని కీలక వ్యాఖ్యలు చేశారు. ఇటు రాష్ట్రంలో బీఆర్ఎస్, కాంగ్రెస్లు రెండూ కుటుంబ ప్రయోజనాల కోసం పనిచేసే పార్టీలేనని ప్రధాని నరేంద్ర మోడీ తీవ్రస్థాయిలో విమర్శించారు. కాంగ్రెస్ అధికారంలో ఉన్న రాష్ట్రాల్లో ఒకే రకమైన మోడల్ నడుస్తోందని, ఎన్నికల ముందు అమలు చేయలేని హామీలు ఇచ్చి, అధి కారంలోకి వచ్చాక వాటిని తప్పించుకోవడానికి సాకులు వెతకడం ఆ పార్టీకి అలవా టని మండిపడ్డారు. ప్రస్తుతం తెలంగాణలో కూడా కాంగ్రెస్ ప్రభుత్వం ఇదే ధోరణిని అవలంబిస్తోందని ప్రధాని మోడీ ధ్వజమెత్తారు. దేశం మొత్తం మార్పు కోరుకుంటోంది..ఒకప్పుడు దక్షిణాదిలో, ఈశాన్యంలో బీజేపీని అంటరాని పార్టీగా చూశారని.. ఇప్పుడు వాళ్లే కన్నతల్లిగా కాపాడుకుంటున్నారని ప్రధాని మోడీ అన్నారు. తెలంగాణ యువత ప్రేమ తన కళ్లతో స్వయంగా చూస్తున్నానని పేర్కొన్నారు. రాజకీయాల్లో గెలుపోటములు సహజమని అన్నారు. పశ్చిమ బెంగాల్ ఫలి తంపై ప్రపంచమంతా చర్చ జరిగిందని తెలిపారు. అక్కడ ఓడింది రాజకీయ పార్టీ కాదని, రాజ్యాంగ వ్యతిరేక శక్తుల ని సంచలన వ్యాఖ్యలు చేశారు. దేశం మొత్తం మార్పు కోరకుంటున్నదని, "ప్రస్తుతం కాంగ్రెస్ మూడు రాష్ట్రాల్లోనే అధికారంలో ఉంది. కాంగ్రెస్ ఎక్కడ అధికారంలో ఉన్నా.. అబద్ధాలతోనే పాలన సాగి స్తోంది. హామీలతో ఆకాశానికి ఎత్తి తర్వాత మోసం చేస్తారు. కాంగ్రెస్ మావోయిస్టు పార్టీగా మారింది. ముస్లింలీగ్ మావోయిస్టు కాంగ్రెస్ మారింది. మావోయిస్టుల హింసతో తెలంగాణ తీవ్రంగా నష్టపోయింది. దేశమంతా మావోయిస్టు లు అంతమైనా తెలంగాణలో ఇంకా ఉ న్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం పోలీసులకు స్వేచ్ఛ ఇవ్వడం లేదు. తెలంగాణలో మావోయిస్టులను అంతం చేయాలంటే బీజేపీ పాలన రావాలి. పోలీసులకు ఆనాడే ఫ్రీ హ్యాండ్ ఇచ్చి ఉంటే.. కాంగ్రెస్, లెఫ్ట్ పార్టీలు మావోయిస్టులకు అండగా నిలుస్తున్నాయని ప్రధాని నరేంద్రమోడీ విమర్శించారు. గతంలో కాంగ్రెస్ ప్రభుత్వం మావోయిస్టులపై కఠిన చర్యలు తీసుకోవడానికి వెనుకడుగు వేసిందని, అప్పట్లోనే తెలంగాణ పోలీసులకు పూర్తి స్వేచ్ఛ ఇచ్చి ఉంటే వారిని ఎప్పుడో అణిచివేసేవారని పేర్కొన్నారు. ప్రస్తుతం మా వోయిస్టులు తమ అంతిమ శ్వాసను లెక్కిస్తున్నారని, తెలంగాణ క్రమంగా మావోయి స్టు రహితంగా మారుతోందని ధీమా వ్యక్తం చేశారు. ఇక అంతర్జాతీయ యుద్ధాల కార ణంగా ఇంధన సంక్షోభం తలెత్తినప్పటికీ దేశంలో ధరలు పెరగకుండా నియంత్రిచి స్తున్నామని వెల్లడించిన ఆయన, పెట్రోల్, డీజిల్ వినియోగాన్ని తగ్గించేందుకు ప్రజలు మెట్రో సేవలను, ఎలక్ట్రిక్ వాహనాలను ఎక్కువగా వినియోగించుకోవాలని పిలుపునిచ్చారు.



### వికసిత్ భారత్కు మోడీ నవసూత్రాలు

- పెట్రోల్, డీజెల్ను పరిమితంగా వాడాలి
- ఎలక్ట్రిక్ వాహనాలు వినియోగించాలి.
- మెట్రోలో ప్రయాణిస్తే ఇంధనం పొదుపు
- దుబారా ఖర్చులు, ఆడంబరాలు వద్దు
- విదేశీ ప్రయాణాలు తగ్గించుకోవాలి
- ఏడాదిపాటు బంగారం కొనకుండా శపథం చేయాలి.
- వంటింట్లో స్వదేశీ సరుకుల్నే వాడాలి
- ఎరువులు, రసాయనాలు వాడకం తగ్గాలి
- ఆన్లైన్ మీటింగ్లు, వర్క్ ఫ్రమ్ హోమ్లు బెస్ట్

### విదేశీ మారక ద్రవ్యాన్ని కాపాడుకోవాలి..

దేశ ఆర్థిక స్థితిగతులను బలోపేతం చేసే దిశగా విదేశీ మారక ద్రవ్యాన్ని కాపాడుకోవాలని ప్రధాని నరేంద్ర మోడీ అన్నారు. ఇందుకోసం కనీసం ఏడాది పాటు విదేశీ పర్యటనలు, బంగారం కొనుగోళ్లు, వంట నూనెల వినియోగాన్ని తగ్గించుకోవా లని ఈ సందర్భంగా ఆయన దేశ ప్రజలకు పిలుపునిచ్చారు. విదేశాల నుంచి భారీగా దిగుమతి చేసుకుంటున్న రసాయన ఎరువుల వల్ల భూమికి నష్టం వాటిల్లుతోందని ఆందోళన వ్యక్తం చేశారు. వాటి వాడకాన్ని తగ్గించడం ద్వారా విదేశీ ద్రవ్యాన్ని ఆదా చేయవచ్చని సూచించారు. వ్యవసాయ రంగంలో డీజిల్ వినియోగానికి బదులుగా సోలార్ పంప్సెట్లను ప్రోత్సహిస్తున్నామని ప్రధాని తెలిపారు. రైతులు స్వదేశీ పరికరాలను ఎక్కువగా వాడాలని కోరారు. కేవలం దీపావళి దీపాలు కొనడం మాత్రమే 'స్వదేశీ'ని ప్రోత్సహించడం కాదని వ్యాఖ్యానించారు. రోజువారీ జీవితంలో విదేశీ వస్తువులపై ఆధారపడటం తగ్గించుకోవడమే అసలైన స్వదేశీ మంత్రమని ప్రధాని మోడీ స్పష్టం చేశారు.

### ఆర్థిక భారం మోస్తూ ప్రజలను కాపాడుకున్నాం

"తీవ్రమైన కొరత ఓ వైపు, పెరిగిన ధరల భారం మ-రోవైపు దేశ ఆర్థిక వ్యవస్థను చిన్నాభి న్నం చేశాయి. రెండు నెలల నుంచి ప్రజలపై భారం పడకుండా అన్ని చర్యలు తీసుకుంటు న్నాం. ఆర్థిక భారం మోస్తూ కాపాడుకున్నాం. యుద్ధం కారణంగా వచ్చే నష్టాన్ని కేంద్రమే భరిస్తోంది. ధరలను పెంచడం లేదు, ప్రజలపై భా రం వేయడం లేదు. క్లిష్ట సమయంలో దేశ ప్రజలకు నా వినతి. పెట్రోల్, డీజిల్ పరిమితంగా వినియో గించండి. విదేశీ మాదకద్రవ్యాన్ని కాపాడుకోవాల్సిన భాధ్యత మనపై ఉంది. ప్రజలు ఎలక్ట్రిక్ వాహనాలను విని యోగించాలి. ప్రైవేటు సంస్థలు వర్క్ మ్ హోమ్, ఆన్లైన్ మీ టింగ్లు పెట్టుకోవాలి. ప్రజా రవాణాను వినియోగించాలి. మధ్యతరగతి ప్రజలు ఖర్చులు తగ్గించుకోవాలి. మధ్యతరగతి ప్రజలు విదేశీ ప్రయాణాలు మానుకోవాలి" ప్రధాని మోడీ తన ప్రసంగం ద్వారా దేశ ప్రజలకు పిలుపునిచ్చారు.

### తెలంగాణ ప్రజలకు ప్రధాని తెలుగులో శుభాకాంక్షలు

బహిరంగ సభలో ప్రసంగం ప్రారంభానికి ముందు ప్రధాని నరేంద్రమోడీ తెలు గులో మాట్లాడారు. "నా ప్రియమైన తెలంగాణ ప్రజలారా.. మీ అందరికీ హృదయ పూర్వక శుభాకాంక్షలు" అని అన్నారు. దీంతో కార్యకర్తలు కేరింతలు కొడుతూ.. పెద్దఎత్తున నినాదాలు చేశారు. ప్రారంభంలో 'భారత్ మాతాజీ జై" అన్న నినాదంతో ప్రసంగం మొదలు పెట్టి చివరలో 'వందే మాతరం' నినాదాలతో ముగించారు.

# రేవంత్.. మాతో కలిసి నడవండి

**హైదరాబాద్ :** విశాల దృక్పథంతో భారతీయ జనతా పార్టీ దేశాన్ని పాలిస్తోందని, ఏ రాష్ట్రం పైనా, ప్రాంతం పైనా మాకు ద్వేషం లేదని ప్రధానమంత్రి నరేంద్ర మోడీ స్పష్టం చేశారు. ఆశించిన ప్రగతి సాధించాలంటే ప్రభుత్వాలు రాజకీయాలకు అతీతంగా పనిచేయాలని సూచించారు. ప్రభుత్వంగా మాతో కలిసి నడిస్తే, ఎంచుకున్న లక్ష్యాలు మరింత చేరువవుతాయని పేర్కొన్నారు. "రేవంత్ జీ.. మేరేసే జోడో" అంటూ కీలక వ్యాఖ్యలు చేశారు. రాజకీయాలకు అతీతంగా అభి వృద్ధి చేయడం కేంద్ర ప్రభుత్వంగా తమకున్న భాధ్యత అని, ప్రస్తు తం ఆ విధానాన్ని అమలు చేస్తూ ముందుకు సాగుతున్నామని చెప్పారు. ఆదివారం హైదరాబాద్ ఇంటర్నేషనల్ కన్వెన్షన్ సెంటర్ (హెచ్ఐసీసీ)లో సుమారు రూ.9,400 కోట్ల భారీ వ్యయంతో పూర్తిచేసిన పలు అభివృద్ధి ప్రాజెక్టులను ప్రధాని మోడీ జాతికి అంకి తం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రభుత్వంగా పరస్పర సహకారంతో పనిచేస్తే, గుజరాత్తో సమానంగా తెలంగా ణాకు ప్రోత్సాహకాలు ఉంటాయని స్పష్టం చేశారు. 2027 నాటికి ప్రపంచంలోనే అగ్రగామి ఆర్థిక శక్తిగా ఎదిగి భారత్ స్వప్నం సాకా రం చేస్తామని ధీమా వ్యక్తం చేశారు. రాష్ట్రాలు సహకరిస్తేనే కేంద్రం ఎంచుకున్న లక్ష్యం నెరవేరుతుందని, ఆ దిశగా రాజకీయాలకు అతీ తంగా కలిసి రావాలని రేవంత్ సర్కారుకు సూచించారు. ఇప్పు దున్న స్థితిలో కేంద్రం తమవంతు భాగస్వామ్యంగా అభివృద్ధి చేస్తోందనీ, ఫలితంగా హైదరాబాద్ మహానగరం ఉద్యోగ భాండా గారంగా నిలుస్తోందని ప్రధాని వ్యాఖ్యానించారు. అలాగే సైబరాబాద్ మ్యానుఫ్యాక్చరింగ్ పవర్ హౌస్ గా నిలిచిందని కితాబిచ్చారు. రాజకీయంగా ఆరోపణలు చాలా వస్తాయని, వాటన్నింటినీ తాము పట్టించుకోబోమని నరేంద్రమోడీ చెప్పారు. ఒకప్పటి ఉమ్మ డి ఆంధ్రప్రదేశ్ లో ఏటా రాష్ట్రానికి రైల్వే ఆడ్జెట్ సుమారు రూ.1000 కోట్లు ఉండగా, ప్రస్తుతం కేవలం తెలంగాణాలోనే రైల్వే బడ్జెట్ను రూ.5,500 కోట్లకు పెంచామని గుర్తు చేశారు. అలాగే ప్రస్తుతం రూ.50 వేల కోట్ల విలువైన రైల్వే ప్రాజెక్టులు కొనసాగుతున్నాయని తెలిపారు. అంతర్జాతీయ పెట్టుబడులను ఆకర్షించేలా సైబరాబాద్ను తీర్చిదిద్దుతున్నామని ప్రధాని పేర్కొ న్నారు. సైబరాబాద్ అభివృద్ధికి కేంద్రం వేలాది కోట్లు కేటాయించిందని చెప్పారు. అం తర్జాతీయ స్థాయిలో సైబరాబాద్కు గుర్తింపు ఉందని కొనియాడారు. ఇవాళ ప్రారంభిం. చిన ప్రాజెక్టులతో వేలాది ఉద్యోగాలు వస్తాయన్నారు. "రేవంత్.. జాగ్రత్తగా విను. తెలంగాణ అభివృద్ధికి కేంద్రం ఎన్నో పథకాలను అమలు చేస్తోంది. రాష్ట్రంలో రోడ్డు, రైలు కనెక్టివిటీని భారీగా పెం చాం. అయినా ప్రాధాన్యత ఇవ్వడం లేదని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అంటున్నారు. ఆయన తన మాటలను జాగ్రత్తగా వినాలి. కేవలం రోడ్ల నిర్మాణానికే రూ. 2 లక్షల కోట్లు కేటాయించాం. దీనివల్ల తెలంగాణకు ఎంతో లాభం చేకూరింది. ఉమ్మడి ఏపీలో రైల్వేకు కేవలం రూ. వెయ్యి కోట్లు ఇస్తే, మేము తెలంగాణకు రూ. 5,500 కోట్లు కేటాయించాం. రాష్ట్రానికి 5 వందే భారత్, 6 అమృత్ భారత్ ఎక్స్ప్రెస్ రైళ్లను ఇచ్చాం. కాజీపేట జంక్షన్ను వేల కోట్లతో అభివృద్ధి చేస్తున్నాం" అని ప్రధాని నరేంద్రమోడీ గుర్తు చేశారు, తెలంగాణ ప్రగతి కోసం కేంద్రంతో కలిసి నడవాలి "నాడు గుజరాతు అందిన నిధుల కంటే, నేడు తెలంగాణకు రెట్టింపు నిధులు ఇచ్చేందుకు తాము సిద్ధంగా ఉన్నామని, రేవంత్ చెప్పినట్టు గుజరాత్ తరహాలోనే నిధులు ఇస్తే తెలంగాణకు ఇప్పుడు వస్తున్న దానిలో సగమే వస్తాయి-ు" అని మోడీ ఈ సందర్భంగా తన ప్రసంగంలో చమత్కరించారు. రాహుల్ గాంధీ చేపట్టిన "భారత్ జోడో యాత్రకు, తెలంగాణ కాంగ్రెస్ చేపట్టిన "హాత్ సే హాత్ జో డో" కార్యక్రమానికి కౌంటర్గా ప్రధాని ఈ పదాన్ని ప్రయోగించడం గమనార్హం. అయితే తెలంగాణ ప్రగతి కోసం కేంద్రంతో కలిసి నడవాలని, రాష్ట్రానికి అవసరమైన సహాయం అందిస్తామని మోడీ స్పష్టమైన భరోసా ఇచ్చారు. తెలంగాణాలోనూ అభివృద్ధి పరులుగు..

### రాజకీయాలకు అతీతంగా అభివృద్ధి చేస్తాం

"సైబరాబాద్ సామర్థం ప్రపంచానికి తెలుసు. ఈ ప్రాజెక్టుల ద్వారా వేలాది ఉద్యోగాలు, ఆధునిక వసతులు వస్తాయి. జహీరా " బాద్ ఇండస్ట్రియల్ కారిడార్, వరంగల్ టెక్స్టైల్ పార్క్ ద్వారా యువతకు ఉపాధి. గత 11 ఏళ్లలో తెలంగాణలో నేషనల్ హైవేలు డబుల్ అయ్యాయి. రైల్వే బడ్జెట్ 1000 కోట్ల నుంచి 5,500 కోట్లకు పెరిగింది. ఐదు వందే భారత్ రైళ్లు నడుస్తున్నాయి. ఎనర్జీ సెక్యూరిటీ సీఎన్జీ ప్రమోషన్ ద్వారా విదేశీ మారకం మిగులుస్తాం. రాజకీ లి యాలు పక్కన పెట్టి అభివృద్ధి కోసం కలిసి పనిచేద్దాం. గుజరాత్కు ద్ధి ఇచ్చినంతే తెలంగాణకు ఇస్తాం" అని స్పష్టం చేశారు. "ఈ పర్యటన తెలంగాణ అభివృద్ధికి కొత్త ఊపు అందించింది. రీజనల్ రింగ్ రోడ్, ఇండస్ట్రియల్ పార్కులు, టెక్స్టైల్ సెక్టర్ పునరుద్ధరణ, రైల్వే-హైవే కనెక్టివిటీ పెంపుద్వారా ఉపాధి, ఆర్థిక వృద్ధి వేగం పుంజుకుంటాయి. ఇ సీఎం రేవంత్ రెడ్డి చెప్పినట్లు, దేశం-ప్రజలు ముందు అనే దృక్ప ధంతో తెలంగాణ రైజింగ్ 2047 డాక్యుమెంట్ ద్వారా లక్ష్యాలు సాధించాలి. కేంద్రం నుంచి సహకారం కోరుతూ సింగిల్ విండో సిస్టమ్, ప్రాజెక్టుల వేగవంతమైన అమలు అవసరమని ఆయన అభ్యర్థించారు. వాటిని పరిశీలిస్తాం. ఈ కార్యక్రమం రాజకీయాలకు అతీతంగా అభివృద్ధి ఫోకస్ ను ప్రదర్శించింది. బీజేపీ నేతలు ఇది తెలంగాణలో పార్టీ విస్తరణకు ఉపకరిస్తుంది" అని ప్రధాని తన అభిప్రాయాన్ని వ్యక్తం చేశారు.

# మా ప్రాజెక్టులకు చేయూతనివ్వండి

**వికసిత్ భారత్ కలిసి నడుస్తాం**

**రెండు గంటల సమయమిస్తే దూసుకుపోతున్నాం**

**ఆర్థిక సుస్థిరత వైపు అడుగులేస్తున్నాం**

**మా ప్రతిపాదనలన్నీ మీ ముందుంచుతాం**

**ఫ్యూచర్ సిటీ, మెట్రో, డ్రై పోర్ట్, మూసీ పునరుజ్జీవనానికి సహకరించండి: ప్రధాని మోడీకి సీఎం రేవంత్ వినతి**



**హైదరాబాద్ :** దేశ పురోభివృద్ధిలో తెలంగాణ రాష్ట్రం కీలక భాగస్వామ్య పాత్ర పోషిస్తోందనీ, కేవలం గుజరాత్తో పాటు ఉత్తరాది రాష్ట్రాలకే కాదు, తెలంగాణపైనా పెద్దమనసు చూపాలని రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి 'మోడీజీ.. దిల్ బడావో' అంటూ విజ్ఞప్తి చేశారు. కొత్తగా ఏర్పడిన రాష్ట్రంలో అనేక సమస్యలు చుట్టుముట్టి ఉన్నప్పటికీ, ఆర్థిక సుస్థిరత వైపు అడుగులు వేస్తున్నామని పేర్కొన్నారు. తాము చేపడుతున్న అభివృద్ధి ప్రాజెక్టులకు సహకరించాల్సిందిగా కోరారు. ప్రధాని నరేంద్రమోడీ హైదరాబాద్ పర్యటనలో భాగంగా ఆదివారం హెచ్ఐసీసీ వేదికగా జరిగిన పలు అభివృద్ధి కార్యక్రమాల ప్రారంభోత్సవ సభలో సీఎం రేవంత్ ప్రసంగించారు. ఇది కేంద్ర ప్రభుత్వ కార్యక్రమం కాదని ఇది భారత్ వికాస్ ఉత్సవ మని స్పష్టం చేశారు. ప్రధాని ప్రణాళిక అయిన 'వికసిత్ భారత్'తో కలిసి నడుస్తా మని భరోసా ఇచ్చారు. ఐదు రాష్ట్రాల ఎన్నికలు పూర్తయిపోయాయనీ, ఇప్పుడు రాజకీయాలు మాట్లాడాల్సిన పనిలేదని, అభివృద్ధి గురించి మాట్లాడేందుకు ఇది సరైన వేదిక అని చెప్పారు. ఢిల్లీ, ముంబై, చెన్నై, కోల్కతా, బెంగళూరు లాంటి ప్రధా న నగరాలతో సమానంగా హైదరాబాద్ అభివృద్ధికి చేయూతనివ్వాలని కోరారు. హైదరాబాద్ మహానగర విస్తరణలో భాగంగా తమ ప్రభుత్వం ఎంచుకున్న ఫ్యూచర్ సిటీ, మెట్రో రైలు, డ్రై పోర్టు, మూసీ పునరుజ్జీవం తదితర ప్రాజెక్టులకు ఆర్థిక సహకారం అందజేయాలని విజ్ఞప్తి చేశారు.

### తెలంగాణను నెం.1 చేయడమే లక్ష్యం

తెలంగాణను నంబర్ వన్ చేయడమే తమ లక్ష్యమని, 2047 నాటికి 30 ట్రిలి యన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థను కేంద్రం లక్ష్యంగా పెట్టుకుందనీ, దీనిలో తెలంగాణ 3 ట్రిలియన్ డాలర్ల వాటా ఇవ్వాలని లక్ష్యంగా నిర్దేశించుకుందని గుర్తు చేశారు. వీటిని సాధించేందుకు, తెలంగాణ అభివృద్ధికి ప్రధాని సహకారం కావాలని కోరారు. దేశ జనాభాలో తెలంగాణ 3 శాతం వాటా కలిగి ఉందని దేశజీడీపీకి తెలంగాణ 5శాతం వాటా ఇస్తోందన్నారు. ప్రధానిది పెద్ద మనసు అని కేంద్ర మంత్రులు కిషన్ రెడ్డి, బండి సంజయ్ అంటుంటారని, తెలంగాణపై కూడా పెద్ద మనసు చూపించాలని ఈ సందర్భంగా నరేంద్ర మోడీకి విజ్ఞప్తి చేశారు. మోడీపై తెలంగాణ ప్రజలు ఎన్నో ఆశలు పెట్టుకున్నారని చెప్పుకొచ్చారు. దేశాన్ని మోడీ అభివృద్ధి చేస్తున్నారు కానీ తెలంగాణకు తగిన ప్రాధాన్యం లభించడం లేదన్నారు.దేశాభివృద్ధిలో

### ఆ మహానగరాలే కీలకం

దేశాభివృద్ధిలో ఆరు మహానగరాలు కీలక పాత్ర పోషిస్తున్నాయని, దేశానికి సింహభాగం ఆదాయం ఇస్తున్న ఆరు నగరాలను కేంద్రం ప్రోత్సహించాల్సిన అవసరం ఉ ందని సీఎం రేవంత్ అభిప్రాయపడ్డారు. ఈ ఆరు నగరాల అభివృద్ధి, అనుమతుల కోసం పీఎంవోలో స్పెషల్ టాస్క్ ఫోర్స్, సింగిల్ విండో విధానం కోసం ప్రత్యేక విభాగం ఏర్పాటు చేయాలన్నారు. తాను ప్రధానిమోడీ, కేంద్రమం త్రులతో అనేక సార్లు కలిసి కొన్నింటిపై వినతిపత్రాలు ఇచ్చాననీ, అందులో కొన్ని పనులయ్యాయని, మరి కొన్ని పెండింగ్లో ఉన్నాయన్నారు. వికసిత్ భారత్ కోసం ఎంత వేగంగా పని చేస్తున్నారో తెలంగాణలో అంత వేగంగా పనులు జరగడం లేదని చెప్పారు. రీజినల్ రింగ్ రోడ్డు, మెట్రో రైల్, మూసీ, ఫ్యూచర్ సీటీ, రేడియల్ రోడ్డు, హైదరాబాద్ టు మచిలీపట్నం పోర్టు కోసం హైవే, రైల్వేలైన్ అంశాలపై తమ ప్రతిపాదనలు తెలియజేసేందుకు ప్రధాని మోడీ కేవలం 2 గంటల సమయం ఇవ్వాలని కోరారు.ముందు భారత దేశం, తర్వాత ప్రజలు, ఆ తర్వాతే పార్టీ అనేది స్పష్టమనీ, ఆ స్ఫూర్తితోనే దేశ నిర్మాణానికి ప్రధానమంత్రి వికసిత్ భారత్ 2047ను ప్రకటించినప్పుడు, తాము భాగస్వాములైనట్టు చెప్పారు. తెలంగాణ రైజింగ్ కు పూర్తి సహకారం అందిస్తారనే విశ్వాసంతమకు ఉందని తెలపారు. కాకతీయ మెగా టెక్స్టైల్స్ పార్క్, రైల్వే ప్రాజెక్టులు ప్రారంభించేందుకు వచ్చారనీ, ఎన్నికలు పూ-ర్తయ్యాక ఇక అభి వృద్ధిపై దృష్టి పెట్టాలని పీఎంకు సీఎం రేవంత్ రెడ్డి పదేపదే గుర్తు చేశారు.

### తెలంగాణకు మీ ఆశీస్సులు అందించాలి

ప్రధానమంత్రిగా డాక్టర్ మన్మోహన్ సింగ్ ఉన్నపుడు ఆయన సహకారంతో మీరు గుజరాత్ మోడల్ను అభివృద్ధి చేశారనీ, తెలంగాణ ప్రజలు కూడా రాబోయే పదేళ్లలో మీ సహకారంతో అభివృద్ధి చేయాలని కోరుకుంటున్నారనీ చెప్పారు. 2034లో 1 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థకు చేరుకుంటామనే నమ్మకముందనీ, 2047 నాటికి 3 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థకు చేరుకుంటామని ఆశిస్తున్నట్టు చెప్పారు. నాడు మన్మోహన్సింగ్ ఆశీస్సులు అందించినట్లే ఇప్పుడు తెలంగాణ ప్రజలకుర మోడీ ఆశీస్సులు అందించాలని కోరారు. తెలంగాణకు సంబంధించిన కొన్ని ప్రాజెక్టులకు అత్యవసర అనుమతులు, ఆమోదాలు అవసరమనీ, మూసీ నది, మెట్రో రైలు, రేడియల్ రోడ్లు, హైదరాబాద్ -మచిలీపట్నం వరకు 12 వరుసల రహదారికి సంబంధించి సమయం కేటాయించి సమీక్షించాలని కోరారు.

# కన్నీళ్లు పెట్టుకున్నా కనికరం చూపరే..

**కాంగ్రెస్ వాళ్లే కలెక్టరేట్ల ముందు ధర్నాలు చేస్తుండ్రు**

**వడ్ల కొనుగోళ్లపై సీఎం, మంత్రులకు పట్టింపే లేదు**

**సివిల్ సప్లైస్ కార్పొరేషన్ అవినీతి వల్లే రైతులు బలి**

**బీఆర్ఎస్ శాసనసభ పక్ష ఉ పనేత హరీష్ రావు**



సంగారెడ్డి : కొనుగోలు కేంద్రాల్లో రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, పంటలను కొనుగోలు చేయాలని కన్నీరు పెట్టుకుంటున్నారా ష్ట ప్రభుత్వం పట్టించుకోవడం లేదని బీఆర్ఎస్ శాసనసభ పక్ష ఉపనేత టి.హరీష్ రావు అన్నారు. ఆదివారం మెదక్ జిల్లా చేగుంట మండలం కర్ణాల్పల్లిలో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని దుబ్బాక ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్రెడ్డి, మెదక్ మాజీ ఎమ్మెల్యే పద్మాదేవేందర్ రెడ్డితో కలిసి ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లా డుతూ రాష్ట్ర ప్రభుత్వం వడ్ల కొనుగోళ్ల విషయంలో పూర్తిగా విఫలమైందన్నారు. కర్ణాల్పల్లి కొనుగోలు కేంద్రం ప్రారంభించి 25 రోజులు గడిచినా ఇప్పటివరకు కేవలం రెండు లారీలు మాత్రమే రావడం దారుణమన్నారు. పది రోజులకు ఒక లారీ వస్తే రైతుల వడ్లు ఎప్పుడు కొనుగోలు చేస్తారని ప్రశ్నించారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇప్పటి వరకూ వడ్ల కొనుగోళ్లపై ఒక్కసారి కూడా కలెక్టర్లతో సమావేశం నిర్వహించ లేదని విమర్శించారు. ఢిల్లీ పర్యటనలు తప్ప రైతుల సమస్యలపై ప్రభుత్వానికి ఆసక్తి లేదని ఆరోపించారు.

### ఏసీ గదుల్లో కూర్చొని అబద్ధాలు చెబుతున్నారు

మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ఏసీ గదుల్లో కూర్చొని అబద్ధాలు చెబుతున్నారని, ఒకసారి కొనుగోలు కేంద్రాలు సందర్శిస్తే రైతుల బాధలు తెలుస్తాయని హరీషావు అన్నారు. అధికార కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలే కలెక్టరేట్ల ముందు ధర్నాలు చేస్తున్నారంటే ప్రభుత్వ వైఫల్యం ఎంత తీవ్రమో అర్థమవుతుందన్నారు. మక్కలు, శనగలు, సన్నవర్ అమ్మిన రైతులకు ఇప్పటివరకు చెల్లింపులు లేవని, జొన్నల కొను గోలు కేంద్రాలు ఇంకా ప్రారంభం కాలేదని పేర్కొన్నారు. 35 రోజులుగా సన్నవర్ కొనుగోళ్లు నిలిచిపోయి రైతులు తీవ్ర నష్టాలు చవిచూస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. సివిల్ సప్లైస్ కార్పొరేషన్లో జరిగిన అవినీతి కారణంగానే ఆ సంస్థ ఆర్థికంగా దెబ్బతిందని, దాని ప్రభావం రైతులపై పడుతోందని పేర్కొన్నారు. చేగుంట మండ లంలోని పది గ్రామాల్లో వడగండ్ల వాన వల్ల పంటలకు తీవ్ర నష్టం జరిగిందని, ప్రభుత్వం వెంటనే లారీలు పంపించి కొనుగోళ్లు వేగవంతం చేయాలని డిమాండ్ చేశారు. రైతుల సమస్యలు పరిష్కరించకపోతే బీఆర్ఎస్ నాయకులు, ఎమ్మెల్యేలతో కలిసి కలెక్టరేట్ల ముట్టడికి దిగుతామని హెచ్చరించారు.

# వికారాబాద్ జిల్లాలో మావోయిస్టుల కలకలం!

**మహిళతోపాటు నలుగురిని అదుపులోకి తీసుకున్న పోలీసులు**

**గడ్చిరోలి నుంచి తాండూరుకు మకాం.. రైల్వే కూలీలుగా అవతారం**

**మహారాష్ట్ర, తెలంగాణ పోలీసుల జాయింట్ ఆపరేషన్**

**రుక్మాపూర్ స్టేషన్ వద్ద పట్టివేత**

**వికారాబాద్ :** ఆపరేషన్ కగార్తో మావోయిస్టు పార్టీ అగ్రనేతలు లొంగుబాటు దిశగా పయనించడంతో మిగిలిన కేడర్ సేఫ్ జోన్ వైపు అడుగులు వేస్తున్నారు. ఈ క్రమంలో మహారాష్ట్రలోని గడ్చిరోలి డివిజన్కు చెందిన మావోయిస్టులు వికారాబాద్ జిల్లా తాండూరును సేఫ్ జోన్గా భావించి మకాం మార్చు కున్నారు. నలుగురు మావోయిస్టులు పది రోజులుగా తాం డూరుకు సమీపంలోని రుక్మాపూర్ రైల్వేస్టేషన్ వద్ద జరుగు తున్న ట్రాక్ పనులలో కూలీలుగా చేరారు. వీరిలో ఒక మహిళ కూడా ఉన్నారు. ఇంటిలిజెన్స్ సమాచారం మేరకు మహారాష్ట్ర, తెలంగాణ పోలీసులు సంయుక్తంగా శనివారం అర్ధరాత్రి తర్వాత రెండు గంటలకు రుక్మాపూర్ రైల్వేస్టేషన్ వద్ద తాత్కాలిక నివాసాలలో నిద్రిస్తున్న నలుగురు మావో 'యిస్టులను అదుపులోకి తీసుకున్నారు. వారిని తాండూరు పట్టణ పోలీస్ స్టేషన్కు తరలించాక మహారాష్ట్ర పోలీసులు తమ వెంట తీసుకుపోయారు. ఆపరేషన్ కగార్ ముగిసిన తరువాత అనంతరం భద్రతా దళాలు జల్లెడ్డపడుతున్నాయి. మహారాష్ట్రలోని గడ్చిరోలి, ఛత్తీస్గఢ్లోని సుక్మా, బీజా పూర్, అహేరీ, అబూజమడ్, నేషనల్ పార్కులాంటి ప్రాంతా ల్లో మావోయిస్టుల ఏరివేతకు సీఆర్పీఎఫ్ పాటు సీ-60 కమాండోలు గాలిస్తున్నారు. ఈ క్రమంలో ఆరుగురు మావో 'యిస్టుల జాడ కనిపించడం లేదని మహారాష్ట్ర పోలీసులు ప్రకటించారు. వారి కోసం గడ్చిరోలి పోలీసులు తెలంగాణ, ఛత్తీస్ గఢ్ పోలీసులతో సంప్రదింపులు చేస్తున్నారు. నలుగురు మావోయిస్టులు వికారాబాద్ జిల్లా తాండూరు ప్రాంతంలో తలదాచుకున్నట్లు గడ్చిరోలి పోలీసులకు సమాచారం అందింది. దీంతో గడ్చిరోలి జిల్లా అదనపు ఎస్పీ కార్తీక్ మధిరతోపాటు తాండూరు డీఎస్పీ నర్సింగ్ యాదయ్య, ఎస్ఐ విఠల్ రెడ్డి శనివారం రాత్రి నుంచి ప్రత్యేక ఆపరేషన్ ప్రారంభించారు. రుక్మాపూర్ పాత రైల్వే క్వార్టర్స్లో తాత్కాలిక నివాసం ఏర్పాటు చేసుకుని గాఢ నిద్రలో ఉన్న నలుగురు మావోయిస్టులను అర్ధరాత్రి తర్వాత రెండు గంటల ప్రాంతంలో ప్రత్యేక పోలీసు బలగాలు అదుపులోకి తీసుకున్నాయి. గడ్చిరోలి పోలీసులతోపాటు ఇన్ఫార్మర్ కూడా ముసుగు ధరించి వచ్చాడు. అదుపులోకి తీసుకున్న నలుగురు మావోయిస్టులు ఛత్తీస్ గఢ్ రాష్ట్రానికి చెందిన వాసులుగా గుర్తించారు. వారికి సంబంధించిన బ్యాగ్లను కూడా పోలీసులు స్వాధీనం చేసుకున్నారు.

# పెండింగ్ ప్రాజెక్టులను మంజూరు చేయండి

### ప్రధానికి టీపీసీసీ చీఫ్ బహిరంగ లేఖ

**హైదరాబాద్ :** రాష్ట్రానికి సంబంధించి కేంద్రం వద్ద పెండింగ్లో ఉన్న ప్రాజెక్టులతో పాటు కొత్త ప్రాజెక్టులకు అనుమతి ఇవ్వా లని, అంతేగాక రాష్ట్ర అభివృద్ధికి సహకరించాలని ప్రధాన మంత్రి నరేంద్ర మోడీకి టీపీసీసీ అధ్యక్షుడు, ఎమ్మెల్సీ మహేష్కుమార్ గౌడ్ విజ్ఞప్తి చేశారు. తెలంగాణకు నిధులు, అను మతులు ఇస్తేనే మోడీకి రాష్ట్రంపై ప్రేమ ఉందని భావిస్తామని, లేదంటే తెలంగాణ ప్రజలు బీజేపీని ద్రోహులుగా చూస్తారని హెచ్చరించారు. తెలంగాణ ఏర్పాటుపై గతంలో ప్రధాని మోడీ చేసిన వ్యాఖ్యలను ప్రస్తావించిన మహేష్ కుమార్ గౌడ్, బీజేపీ ఎంపీ తేజస్వీ సూర్య తెలంగాణ ఏర్పాటును పాకిస్తాన్తో పోల్చడంపై వివరణ ఇవ్వాలని డిమాండ్ చేశారు. తెలంగాణపై విషం చిమ్మడం బీజేపీ నేతలు ఆపాలని కోరారు. అమరవీరుల త్యాగాలకు గౌరవం ఇవ్వాలని కేంద్రానికి మహేష్ కుమార్ గౌడ్ విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు ఆదివారం బహిరంగ లేఖ రాశారు. ఈ లేఖలో ప్రస్తావించిన పలు అంశాలు ఇలా ఉన్నాయి. హైదరాబాద్ మెట్రో ఫేజ్-2కు వెంటనే కేంద్ర ఆమోదం ఇవ్వాలనీ, దీనికి సంబంధించి రూ.38,595 కోట్ల మెట్రో విస్తరణ ప్రాజెక్టును జాయింట్ వెంచర్లో చేపట్టాలనీ, మూసీ పునరుజ్జీవన ప్రాజెక్టుకు ప్రత్యేక ఆర్థిక సహాయం ఇవ్వడంతో పాటు ఈ ప్రాజెక్టును జాతీయ స్థాయి అర్బన్ రివర్ రీస్టోరేషన్ ప్రాజెక్టుగా గుర్తించాలనీ కోరారు. బాపూఘాట్ గాంధీ సరోవర్ ప్రాజెక్టుకు రక్షణ శాఖ అనుమతులు ఇవ్వడంలో సహకరించాలనీ, రీజినల్ రింగ్ రోడ్ ఉత్తర భాగానికి కి ఫైనాన్షియల్ ఫైనాన్షియల్ అప్ర రీవల్ వెంటనే ఇవ్వాలనీ, అంతేగాక దక్షిణభాగం నిర్మాణానికి కూడా కేంద్ర అనుమతులు మంజూరు చేయాలనీ, రీజినల్ రింగ్ రైలు ప్రాజెక్టును 100 శాతం కేంద్ర నిధులతో చేపట్టాలనీ, హైదరాబాద్-అమరావతి-బందర్ పోర్ట్ గ్రీన్ ఫీల్డ్ ఎక్స్ప్రెస్ హైవే నిర్మించడంతో పాటు, హైదరాబాద్ -బెంగళూరు హైస్పీడ్ కారిడార్ అభి వృద్ధికి చొరవ చూపాలనీ కోరారు. రేడియల్ రోడ్ల నిర్మాణానికి రూ.45 వేల కోటు, హైదరాబాద్ సిగ్నల్ ఫ్రీ ప్రాజెక్టుకు నిధులు, ఫ్లైఓవర్లు, అండర్పస్లు, ఎలివేటెడ్ కారిడార్లకు నిధులు మంజూరు చేయాలనీ, హైదరాబాద్ ఫ్యాబ్ సిటీకి సెమీకండక్టర్ మిషన్ కింద ప్రాధాన్యం ఇవ్వడంతో పాటు కేంద్ర పరిశీలనలో ఉన్న సెమీకండక్టర్ ప్రాజెక్టులకు తుది ఆమోదం ఇవ్వాలనీ చెప్పారు. తుమ్మిడిహెట్టి ప్రాజెక్టుకు మహారాష్ట్ర నుంచి నో అబ్జెక్షన్ సర్టిఫికెట్ ఇచ్చేలా చూడాలని, పాలమూరు-రంగారెడ్డి ప్రాజెక్టుకు జాతీయ హోదా ఇవ్వాలనీ, తెలంగాణ విభజన హామీలను పూర్తిగా అమలు చేయాలని కోరారు.

# ఉద్యమకారుల హామీలు నెరవేర్చకుంటే పోరాటమే

### టీఆర్ఎస్ చీఫ్ కల్వకుంట్ల కవిత



**హైదరాబాద్ :** తెలంగాణ ఉద్యమకారులకు ఎన్నికల ముందు కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలను తక్షణమే అమలు చేయాలని, లేనిపక్షంలో జూన్ 2 తర్వాత ప్రత్యక్ష ఆందోళనలు చేపడతామని తెలంగాణ రక్షణ సేన అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత హెచ్చరించారు. ఆదివారం హైదరాబాద్ బంజారాహిల్స్ లోని పార్టీ కార్యాలయంలో వివిధ ఉద్యమకారుల సంఘాలతో ఆమె భేటీ అయ్యారు. ఈ సందర్భంగా ఉద్యమకారుల డిమాండ్లకు కవిత సంపూర్ణ మద్దతు ప్రకటించారు. ఉద్యమకారుల సంక్షేమం కోసం జార్ఖండ్ ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాల తరహాలోనే తెలంగాణలోనూ ప్రత్యేక సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టాలని ఆమె డిమాండ్ చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వానికి జూన్ 2 వరకు గడువు ఇస్తున్నామని, అప్పటికి స్పందన లేకుంటే ఉద్యమకారులతో కలిసి రోడ్లపైకి వస్తామని స్పష్టం చేశారు. ప్రభుత్వంపై ఒత్తిడి పెంచేందుకు భువనగిరిలో భారీ బహిరంగ సభ నిర్వహించాలని, జిల్లాల వారీగా సమావేశాలు ఏర్పాటు చేయడంతో పాటు భూపోరాటాలను ఉధృతం చేయాలని ఈ సమావేశంలో నిర్ణయించినట్లు తెలిపారు. సమావేశం అనంతరం కవిత ఉ ద్యమకారులతో కలిసి సహపంక్తి భోజనం చేశారు. వారి సాధకబాధకాలను అడిగి తెలుసుకున్నారు. కార్యక్రమంలో మలి దశ తెలంగాణ ఉద్యమకారుల సంక్షేమ సంఘం అధ్యక్షుడు సామ అంజిరెడ్డి, జేపీసీ అధ్యక్షుడు బోగి పద్మ, పూస శ్రీనివాస్, రామగిరి ప్రకాశ్ సహా టీఆర్ఎస్ నాయకులు రూప్ సింగ్, సయ్యద్ ఇస్మాయిల్ తదితరులు పాల్గొన్నారు.

# కేరళ సీఎంగా కేసీ!

**వేణుగోపాల్ వైపు రాహుల్ మొగ్గు!**
**హస్తినలో రహస్య భేటీ.. ఖర్గేకు సందేశం**
**మెజార్టీ ఎమ్మెల్యేల మద్దతు కేసీ వేణుగోపాల్కే**
**కుర్చీ కోసం సతీషన్, చెన్నితాల పోటీ**
**సీఎం ఎంపిక సస్పెన్స్.. కాంగ్రెస్ వర్గాల్లో ఉత్కంఠ**

**న్యూఢిల్లీ:** రాహుల్ గాంధీ కేరళ ముఖ్య మంత్రి పదవికి కేసీ వేణుగోపాల్ను కోరుకుంటున్నారని సమాచారం. ఢిల్లీలో ఆయన వేణుగో పాల్తో ప్రైవేట్ గా కలిసి మాట్లాడారు. పార్టీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే వద్ద అధికారిక సమావేశం ముందే ఈ ప్రత్యేక భేటీ జరిగిందని విశ్వసనీయ వర్గాలు వెల్లడించాయి. కేరళ అసెంబ్లీ ఎన్నికల్లో యూడీఎఫ్ భారీ విజయం సాధించిన నేపథ్యంలో ముఖ్యమంత్రి ఎంపికపై చర్చలు జరుగుతున్నా యి. వేణుగోపా లకు అధిక సంఖ్యలో ఎమ్మెల్యేల మద్దతు ఉందని వార్తలు. అయితే వీడీ సతీశన్, రమేష్ చెన్నితల వంటి నాయకులు కూడా పోటీ పడుతున్నారు. ఢిల్లీలో జరిగిన దీర్ఘ సమావేశాల్లో ఏకాభిప్రాయం కుదరలేదు. రాహుల్ గాంధీ వేణుగోపాల్ను సన్నిహితుడిగా భావిస్తారు. ఆయన ఏఐసీసీలో కీలక బాధ్యతలు నిర్వహిస్తున్నారు. కానీ ఆయన ఎమ్మెల్యే కాదు కాబట్టి కొంత సంక్లిష్టత ఉంది. హై "మాండ్ తుది నిర్ణయం తీసుకోవాల్సి ఉంది. పార్టీలో ఫ్యాక్షన్ పోరు ప్రదర్శనలు జరుగుతున్నాయని రాహుల్ గాంధీ అసంతృప్తి వ్యక్తం చేశారు. ప్రస్తుతం సస్పెన్స్ కొనసాగుతోంది.

# ఇరాక్లో ఇజ్రాయెల్ రహస్య సైనిక స్థావరం

**ఎడారిలో ప్రత్యేక దళాలుం ఇరాన్పై**
**యుద్ధంలో కీలక పాత్ర.. వాలెట్ జర్నల్ వెల్లడి**

బాగ్దాద్: ఇరాక్ దేశం ఎడారి ప్రాంతంలో ఆ దేశానికి తెలియకుం డా ఇజ్రాయెల్ తన సైనిక స్థావరాన్ని ఏర్పాటు చేసుకుం ది.వాల్ట్ జర్నల్ నివేదిక ప్రకారం ఇరాన్పై యుద్ధ సమయంలో ఇరాక్ పశ్చిమ ఎడారిలో రహస్య సైనికకేంద్రాన్ని ఇజ్రాయెల్ నిర్మించింది. ఈ బేస్లో ప్రత్యేక దళాలు ఉండేవి. ఇది వైమానిక దళానికి లాజిస్టిక్ సహాయక కేంద్రంగా పని చేసింది. ఇజ్రాయెల్ ఈ బేస్ ను యుద్ధం మొదలు కాకముందే నిర్మించింది. అమెరికా దీని గురించి తెలుసుకుంది కానీ ఇరాక్ ప్రభుత్వానికి ఏమీ తెలియదు. ఈ కేంద్రంలో డౌన్ అయిన పై లట్లను రక్షించే సెర్చ్ అండ్ రెస్క్యూ బృందాలు కూడా ఉన్నాయి. ఇది ఇరాన్పై వైమానిక దాడులకు మద్దతు ఇచ్చింది.మార్చి నెలలో ఒక గొర్రెల కాపరి ఆ ప్రాంతంలో అనుమానాస్పద హెలికాప్టర్ కార్యకలాపాలు చూశాడు. అతడు ఇరాక్ సైనికులకు సమాచారం ఇచ్చాడు. ఇరాక్ దళాలు ఆ ప్రాంతానికి వెళ్తే ఇజ్రాయెల్ ఆ దళాలపై వైమానిక దాడులు చేసి వాటిని వెనక్కి నెట్టింది. ఈ దాడుల్లో కనీసం ఒక ఇరాక్ సైనికుడుమరణించాడు. ఇలా బేస్ రహస్యం కాపాడబడింది. ఈ బేస్ ఇరాక్ సార్వభౌమత్వాన్ని ఉల్లంఘించినట్టు ఇరాక్ పార్లమెంటు స్పందించింది. మంత్రులను విచారించాలని నిర్ణయించింది. ఇరాక్ అధికారులు ఈ విషయంపై ఎలాంటి అధికారిక వ్యాఖ్యలు చేయడం లేదు. ఈ సంఘటన ఇరాక్ ఎడారి ప్రాంతాల్లో రహస్య కార్యకలాపాలు జరిగినట్టు బయటప డింది. ఇరాన్ యుద్ధంలో తన పరిధిని విస్తరించుకోవడానికి ఈ బేస్ ఇజ్రాయెల్కు ఉపయోగపడింది.

# సముద్రంలోకి ఇరాన్ చమురు

**రోజుకు మూడు మిలియన్ బ్యారెళ్లు వెలికితీత**
**హార్ముజ్ బ్లాకేడ్తో నిలిచిన రవాణా**
**నిల్వ చేసుకునే సదుపాయం లేక ఇబ్బందులు**
**ఖర్గ్ ద్వీపం వద్ద సముద్ర జలాల్లో పారబోత**



**టెహ్రాన్:** ఇరాన్ దేశం తన ఆయిల్ నిల్వ చేసుకునే సామర్థ్యం మించిపోయి సముద్రంలోకి చమురును వేస్తోందా అనే సందేహాలు ఇటీవలి ఉపగ్రహ చిత్రాల వల్ల ఏర్పడ్డాయి. ఖర్గ్ ద్వీపం సమీపంలో పెద్ద ఆయిల్ మరకలు కనిపించాయి. ఇది నిల్వ స్థలాలు నిండిపోవడం వల్ల అదనపు ఆయిల్ను సముద్రంలోకి విడుదల చేస్తున్నట్టు నిపుణులు అంటున్నారు. ఇరాన్ ఈ ఆరోపణలను తిరస్కరించి యూరప్ ట్యాంకర్ల నుంచి వచ్చిన వ్యర్థాల వల్ల అని చెప్పింది. కానీ నిపుణులు అమెరికా నావికా దిగ్బంధనం వల్ల ఎగుమతులు తగ్గి నిల్వ సమస్యలు పెరిగాయని అంటున్నారు. అమెరికా దిగ్బంధనం ఇరాన్ ఓడరేవులు, హార్ముజ్ జలసంధి ప్రాంతంలో ఆయిల్ ట్యాంకర్లను అడ్డుకుంటోంది. ఇది ఇరాన్ ఆయిల్ ఎగుమతులను గణనీయంగా తగ్గించింది. రోజుకు కొన్ని లక్షల బ్యారెల్స్ ఆయిల్ నిల్వలో ఇరుక్కుపోతోంది. ఇరాన్ భూమి నిల్వలు, తేలియాడే ట్యాంకర్లలో కూడా స్థలం తీరిపోతోంది. ఉత్పత్తిని ఆపితే నూనె బావులకు శాశ్వత నష్టం వాటిల్లుతుంది కాబట్టి ఇరాన్ కష్టపడుతోంది. ఈ దిగ్బంధనం వల్ల ఇరాన్ రోజుకు వందల మిలియన్ డాలర్ల ఆదాయం కోల్పోతోంది. ఎగుమతులు బాగా తగ్గాయి. ఇరాన్ పాత నిల్వ స్థలాలు ఉపయోగించడం, రైలు ద్వారా ఇతర దేశాలకు పంపడం వంటి ప్రయత్నాలు చేస్తోంది. కానీ దిగ్బంధనం ఇప్పటికీ సమర్థవంతంగా పని చేస్తోంది. ఇరాన్ ఆర్థిక వ్యవ ఏపై ఒత్తిడి పెరిగింది. ఇది ఇరాన్ను చర్చల వైపు నెట్టవచ్చు. మొత్తం మీద అమెరికా చర్యలు ఇరాన్ ఆయిల్ వ్యవస్థను ఇబ్బంది పెడుతున్నాయి. సముద్రంలో ఆయిల్ మరకలు నిజంగా డంపింగ్ వల్లనే అయినా లేకపోయినా దిగ్బంధనం ప్రభావం స్పష్టంగా కనిపిస్తోంది. ఇరాన్ ఉత్పత్తి తగ్గించడం వల్ల ఆదాయ నష్టాలు పెరుగుతున్నాయి.

# విజయ్ అనే నేను..!

**తమిళనాడు సీఎంగా దళపతి**
**పవర్ నేనే.. పవర్ సెంటర్ నేనే**
**నా ప్రభుత్వంలో వేరే పవర్ సెంటర్లు ఉండవు**
**నేను మీ వాడిని.. అందరి వాడిని**
**గత ప్రభుత్వం ఖజానా ఖాళీ చేసింది**
**ప్రజల సొమ్ములో పైసా తాకను**
**ప్రభుత్వంలో ప్రతిదీ బహిరంగమే**
**సరికొత్త ఆరంభానికి ఇది నాంది**
**నా సోదరుడు రాహుల్ గాంధీ**
**యువత, అనుభవం కలబోతగా 9 మంది మంత్రులు**
**వందేమాతరం పూర్తి ప్రత్యేక ఆకర్షణగా త్రిష**
**విజయ్కు ప్రధాని మోడీ, రాహుల్, స్టాలిన్ అభినందనలు**
**భార్యా పిల్లలు గైర్హాజరు**
**తిరుచ్చి ఈస్ట్ సీటుకు విజయ్ రాజీనామా**




**చెన్నయ్:** కొత్త ప్రభుత్వంలో పవర్ నేనే.. పవర్ సెంటర్ నేనే అని తమిళనాడు కొత్త సీఎం విజయ్ స్పష్టం చేశారు. టీవీకే అధ్యక్షుడు విజయ్ ఆదివారం తమిళనాడు ముఖ్యమంత్రిగా ప్రమాణం చేశారు. చెన్నైలోని నెహ్రూ స్టేడియంలో ఉదయం పది గంటలకు జరిగిన ఈ కార్యక్రమంలో రాష్ట్ర గవర్నర్ రాజేంద్ర విశ్వనాథ్ అర్లేకర్ విజయ్ ప్రమాణం చేయించారు. తమిళగ వెట్రి కళగం పార్టీ 107 సీట్లు గెల్చుకుని, కాంగ్రెస్, విసికె, సిపిఐ, సిపిఎం వంటి మిత్రపక్షాల మద్దతుతో ప్రభుత్వం ఏర్పాటు చేసింది. విజయ్ తో పాటు తొమ్మిది మంది మంత్రులు కూడా ప్రమాణం చేశారు. ఇది తమిళనాడులో ఆరు దశాబ్దాలుగా కొనసాగుతున్న ద్రవిడ పార్టీల పాలనకు ముగింపు పలికింది.

## ప్రజల సొమ్ములో పైసా తాకను

ఎవరైనా నన్ను అవమానించినా, స్నేహితులైనా శత్రువులైనా, ఎని మిది కోట్ల ప్రజలు అందరూ నా ప్రజలే. విద్య, రోడ్లు, తాగునీటి సౌకర్యాలు, ఇతర ప్రాథమిక అవస రాలపై పూర్తి దృష్టి పెడ తాము.ప్రజల డబ్బులో ఒక్క పైసా కూడా నేను తాకను, ప్రజా ధనాన్ని ఎప్పుడూ దుర్వినియోగం చేయను. అవినీతిని అనుమ తించను. ఎవరూ అవినీతి ద్వారా డబ్బు సంపాదించడానికి అవ కాశం ఇవ్వను. మనమంతా కలిసి బలమై న, మంచి తమిళనా డును నిర్మిస్తాము అని విజయ్ హామీ ఇచ్చారు.

## వేరే అధికార కేంద్రాలు ఉండవు

నేను ఒక్కడినే అధికార కేంద్రం. నా ప్రభుత్వంలో వేరే అధికార కేంద్రాలు ఉండవు. నేనే అధికార కేంద్రం.ఇది కొత్త ప్రారంభం. నిజమైన మతసా మరస్యం, సామాజిక న్యాయం యుగం ఇప్పుడు మొదలవుతుం ది. మీరందరూ నాకు కొంత సమయం ఇవ్వండి. నేను వాగ్దానం చేసిన ప్రతిదాన్ని క్రమంగా నెరవేరుస్తాను. నిజాయితీతో అమలు చేస్తాను. ఇది మీ ప్రభుత్వం. కలిసి మనం బలమైన తమిళనాడును నిర్మిద్దాం అని ప్రజలను ఉద్దేశించి విజయ్ అన్నారు. నా సోదరుడు రాహుల్గా గాంధీరాహు ల్ గాంధీ వేదికపైకి వచ్చిన వెంటనే విజయ్ ఆయన చేతిని పట్టుక ఎని స్వాగతం పలికారు. ఇద్దరూ ఒకరినొకరు స్నేహపూర్వ కంగా కలుసుకున్నారు. విజయ్ తన మొదటి ప్రసంగంలో రాహుల్ గాంధీని ప్రత్యేకంగా ప్రస్తావించి నా సోదరుడు రాహుల్ గాంధీ అని అంటూ ధన్యవాదాలు తెలిపారు. రాహుల్ గాంధీ కూడా. విజయ్ను అభినందించి తమిళనాడు ప్రజల ఆశలను నెరవేర్చా లని కోరుకున్నారు. వేదికపై ఇద్దరూ కలిసి జనాన్ని చూసి సెల్ఫీ తీసుకోవడం వైరల్ అయింది. విజయ్ తో పాటు తొమ్మిది మంది మంత్రులుగా ప్రమాణ స్వీకా రం చేశారు. వారిలో బస్సీ అనంద్ అని పిలువబడే ఎన్ ఆనంద్ పార్టీ సాధారణ కార్యదర్శి, తియాగరా య నగర్ నుంచి గెలిచిన శాసనస భ్యుడు. ఆదవ్ అర్జున్ ఎన్నికల ప్రచార నిర్వహణ కార్యదర్శి, విల్లివాక్కం నియోజకవర్గం నుంచి గెలిచారు. కే ఏ సెంగోట్టైయన్ అనుభవజ్ఞులైన నాయకుడు, ఏఐఏడీఎంకే నుంచి టీవీకేలో చేరారు. తొమ్మిది సార్లు శాసనసభ్యుడిగా గెలిచారు. ఎస్ కీర్తన అనే యువతి, ఏకైక మహిళా మంత్రి, శివకాశి నుంచి గెలిచిన యువ శాసనసభ్యురాలు. ఇతర మంత్రులుగా డాక్టర్ కే జి అరుణ్జ్, పి వెంకటరమణన్, సి టి ఆర్ నిర్మల్కుమార్, ఏ రాజ్మోహన్, డాక్టర్ టి కే ప్రభు ప్రమాణం చేశారు. ఈ తొమ్మిది మంది మంత్రుల్లో యువత, అనుభవం మిళితమై ఉన్నా యి. కొందరు పార్టీలోని ఉన్నత స్థాయి నాయకులు, కొందరు మొదటిసారి ఎన్నికైన శాసనసభ్యులు. ప్రమాణ స్వీకారం తర్వాత మంత్రులందరూ విజయ్ను కలిసి ఆయన్ను ఆలింగనం చేసుకోవడం అందర్నీ కదిలించిది.

## వందేమాతరం పూర్తి గీతాలాపన

ప్రమాణ స్వీకార కార్యక్రమంలో వందే మాతరం గీతాన్ని పూర్తి గా ఆరు చరణాలతో ఆలపించారు. ఈ క్రమంలో విజయ్, గవర్న ర్, మంత్రులు, అందరూ నిలబడి గౌరవం తెలిపారు. కొందరు ఇది జాతీయ ఐక్యతను బలపరిచే చర్య అని చెబుతుంటే మరికొందరు సాంప్రదాయాలను గౌరవించడంగా అభివర్ణించారు.

## భార్యాపిల్లలు గైర్హాజరు

విజయ్ ప్రమాణ స్వీకార కార్యక్రమానికి ఆయన భార్య సంగీతా సొర్నలింగం, కుమారుడు జేసన్ సంజయ్, కుమార్తె దివ్య శాషా హాజరు కాలేదు. విజయ్ తల్లిదండ్రులు శోభా చంద్రశేఖర్, ఎస్.ఏ. చంద్రశేఖర్ మాత్రం ముందు వరుసలో కూర్చుని కుమారుడికి మద్దతు తెలిపారు.

## ప్రత్యేక ఆకర్షణగా త్రిష

నటి త్రిషా కృష్ణన్ కార్యక్రమానికి హాజరై విజయ్ కుటుంబ సభ్యులను స్నేహపూర్వకంగా కలిసి అభినందించారు. నీలి రంగు సిల్క్ సారీ, జాస్మిన్ పూలతో అందంగా సిద్ధమై వచ్చిన ఆమె విజయ్ తల్లిని ప్రత్యేకంగా కలిసి మాట్లాడారు. ప్రమాణ స్వీకారం పూర్తి అయిన వెంటనే బయలుదేరారు. ఆమె వెళ్తుండగా అభిమా నులు, మీడియా వ్యక్తులు ఆమెను చుట్టు ముట్టడంతో కొంత గందరగోళం ఏర్పడింది. అయినప్పటికీ త్రిషా ప్రశాంతంగా ఉండి అభిమానులతో స్నేహపూర్వకంగా ప్రవర్తించారు.

## తిరుచ్చి ఈస్టు రాజీనామా

తిరుచ్చి ఈస్ట్ నియోజకవర్గ శాసనసభ్యుడిగా తన పదవి నుంచి విజయ్ రాజీనామా చేశారు. ఈ రాజీనామా లేఖను అసెంబ్లీ స్పీకర్కు పంపించి అధికారికంగా ప్రకటించారు. ముఖ్యమంత్రి బాధ్యతలు చేపట్టినందున ఒక్క నియోజకవర్గం నుంచి మాత్రమే శాసనసభ్యుడిగా కొనసాగాలన్న నిబంధన ప్రకారం ఈ నిర్ణయం తీసుకున్నట్లు విజయ్ కార్యాలయం తెలిపింది. రాజీనామా విజయ్ తన అభిమానులకు సందేశం ఇస్తూ తిరుచ్చి ఈస్ట్ ప్రజలు తనకు ఇచ్చిన ప్రేమకు ధన్యవాదాలు తెలిపారు. ఇకపై పెరంబూర్ నియోజకవర్గానికి మాత్రమే ఆయన ప్రాతినిధ్యం వహిస్తారు.

# 17 ఏళ్ల స్నేహ బంధం అద్భుతం

**2009లో కాంగ్రెస్లో చేరికకు విజయ్ ఆసక్తి**
**ఢిల్లీలో రాహుల్తో భేటీ**
**వేచి ఉండాలని కాంగ్రెస్ నేత సూచన**
**టీవీకే ఆవిర్భావం వేళ విజయ్కు అభినందనలు**
**డీఎంకేతో కాంగ్రెస్ తెగతెంపులు**
**ఇద్దరు స్నేహితుల కలయికతో సర్కారు ఏర్పాటు**



తమిళనాడు ముఖ్యమంత్రి విజయ్ రాహుల్ గాంధీని తన సోదరుడిగా పిలిచి ఎన్ ఫ్రెండా పోలా అని స్నేహపూర్వకంగా సంబోధించడం ఆకర్షణీయంగా మారింది. ఈ స్నేహం 17 సంవత్సరాల క్రితం 2009 సంవత్సరంలో మొదలైంది. ఆ సమయంలో విజయ్ రాజకీయాల్లోకి ప్రవేశించాలని ఆసక్తి

చూపారు. కాంగ్రెస్ పార్టీలో చేరాలని ఆలోచించి ఢిల్లీ వెళ్లి రాహుల్ గాంధీని కలిశారు. ఎన్ఎస్ఈయుఐ నాయకుడు గోపినాథ్ పలనియప్పన్ ద్వారా ఈ సమావేశం జరిగింది. విజయ్ సినిమా షెడ్యూల్ బిజీగా ఉండటంతో రాహుల్ గాంధీ అతనికి సరైన సమయం కోసం వేచి ఉండమని సలహా ఇచ్చారు. ఆ సమావేశం రహస్యంగా జరిగినప్పటికీ అప్పట్లో రాజకీయ ఊహాగానాలకు దారి తీసింది. విజయ్ యూత్ కాంగ్రెస్ లో చేరాలని చర్చలు జరిగాయి కానీ వయసు కారణంగా అది సాధ్యం కాలేదు. అయి నా ఇద్దరూ మధ్య స్నేహం కొనసాగింది. 2024 సంవ త్సరంలో విజయ్ తమిళగ వెట్రి కళగం పార్టీని స్థాపించినప్పుడు రాహుల్ గాంధీ మొదటి నుంచి అభినందనలు తెలిపారు. కష్ట సమయాల్లో రాహుల్ గాంధీ తనను నమ్మారని విజయ్ ఒక సమావేశంలో ప్రకటించారు. ఈ ఎన్నికల్లో తమిళగవెట్రికళగం అతి పెద్ద పార్టీగా అవతరించడంతో కాంగ్రెస్ పార్టీ దీర్ఘకాల భాగస్వామి డీఎంకేను వదిలి విజయ్ పార్టీకి మద్దతు ప్రకటిం చింది.ప్రమాణ స్వీకార కార్యక్రమంలో రాహుల్ గాంధీ ప్రధాన అతిథిగా హాజరైనారు. వేదికపై ఇద్దరూ సోదరుల్లా మాట్లాడు కున్నారు. ఈ స్నేహం వ్యక్తిగతం మాత్రమే కాదు, ఆదర్శాలలో క రీడా సమానత్వం ఉంది. కామరాజ్, అంబేద్కర్, పెరియార్ వంటి నాయకులను విజయ్ తన ప్రేరణగా చెప్పడం ఈ కూటమికి బలం చేకూర్చింది. దక్షిణ భారతదేశంలో బీజేపీ వ్యతి రేక శక్తులను ఏకం చేసే అవకాశంగా ఈ సంబంధం కనిపిస్తోం ది.ఈ 17 సంవత్సరాల స్నేహం ఇప్పుడు రాజకీయ కూటమిగా మారడం తమిళనాడు రాజకీయాల్లో కొత్త అధ్యాయం.

# లక్నోపై చెన్నై ఘనవిజయం..




## నాన్నా.. ఇది నీకోసం..
## చెపాక్‌లో దంచికొట్టిన ఉర్విల్
## ప్లేఆఫ్స్ రేసు నుంచి పంత్ సేన ఔట్

చెన్నై: హ్యాట్రిక్ ఓటములతో ఐపీఎల్-19 సీజన్‌ను ఆరంభించినా ఆ తర్వాత క్రమంగా పుంజుకుని వరుస విజయాలతో అదరగొడుతున్న చెన్నై సూపర్ కింగ్స్ (సీఎస్‌కే) మరో గెలుపుతో ప్లేఆఫ్స్ రేసును రసవత్తరంగా మార్చేసింది. సొంతగడ్డపై ఆదివారం లక్నో సూపర్ జెయింట్స్‌తో జరిగిన మ్యాచ్‌లో రుతురాజ్ సేన.. ప్రత్యర్థిని 5 వికెట్ల తేడాతో మట్టికరిపించింది. లక్నో నిర్దేశించిన 204 పరుగుల ఛేదనలో ఉర్విల్ పటేల్ (23 బంతుల్లో 65, 2 ఫోర్లు, 8 సిక్సులు) చెపాక్‌లో లక్నో బౌలర్లపై పిడుగులా విరుచుకుపడటంతో ఛేదనను ఆ జట్టు 19.2 ఓవర్లలో 5 వికెట్లు కోల్పోయి పూర్తిచేసింది. రుతురాజ్ గైక్వాడ్ (28 బంతుల్లో 42, 3 ఫోర్లు, 2 సిక్సులు) రాణించాడు. మొదట బ్యాటింగ్ చేసిన లక్నో.. జోష్ ఇంగ్లిస్ (33 బంతుల్లో 85, 10 ఫోర్లు, 6 సిక్సులు) మెరుపులకు తోడు షాబాజ్ అహ్మద్ (25 బంతుల్లో 43 నాటౌట్, 3 ఫోర్లు, 3 సిక్సులు) రాణించడంతో ఆ జట్టు నిర్ణీత ఓవర్లలో 203/8 స్కోరు చేసింది. కాగా ఈ విజయంతో పాయింట్ల పట్టికలో చెన్నై 12 పాయింట్లతో ఐదో స్థానానికి చేరగా 8 పరాజయాలతో ప్లేఆఫ్స్ రేసు నుంచి లక్నో జట్టు అధికారికంగా నిష్క్రమించింది.

### ఉర్విల్.. మెరుపుల్

1, 6, 6, 6, 6, 6, 4, 6, 1, 0, 6, 1, 1.. రికార్డు ఛేదనలో సీఎస్‌కే యువ సంచలనం ఉర్విల్ విధ్వంసం అది! 13 బంతుల్లోనే అర్ధశతకంతో లక్నో బౌలర్లను చెడుగుడు ఆడుకుని సీఎస్‌కేను గెలుపు రేసులోకి తీసుకురావడంలో అతడిదే కీలకపాత్ర. క్రీజులో ఉన్నది కొద్దిసేపే అయినా సంజూ శాంసన్ (14 బంతుల్లో 28, 3 ఫోర్లు, 2 సిక్సులు), రుతురాజ్ ధాటిగా ఆడటంతో సీఎస్‌కే 4 ఓవర్లకే 47/1తో ఛేదనను ధాటిగానే ప్రారంభించింది. సంజూ నిష్క్రమణ అనంతరం క్రీజులోకి వచ్చాడు ఉర్విల్. ఎదుర్కొన్న రెండో బంతి నుంచే అతడి విధ్వంసం మొదలైంది. హ్యాట్రిక్ సిక్సులతో అవేశ్ ఖాన్‌ను శిక్షించిన ఈ గుజరాత్ కుర్రాడు.. దిగ్వేశ్ ఓవర్లో విధ్వంసాన్ని తారాస్థాయికి తీసుకెళ్లాడు. ఈ ఇద్దరి ఓవర్లలో చెన్నై ఏకంగా 50 పరుగులు పిండుకోవడంతో పవర్‌ప్లేలో ఆ జట్టు 97/1తో నిలిచింది.

షమీ ఓవర్లో ఆఖరి బంతిని పాయింట్ వైపుగా తరలించి సింగిల్‌తో ఫిఫ్టీ పూర్తిచేసిన ఉర్విల్.. ఈ లీగ్‌లో ఫాస్టెస్ట్ హాఫ్ సెంచరీ సాధించిన జైస్వాల్‌తో సంయుక్తంగా నిలిచాడు. ఫిఫ్టీ అయ్యాక అతడు జేబులోంచి 'దిస్ ఈజ్ ఫర్ యూ పప్పా' అని రాసి ఉన్న చిట్టీని ప్రదర్శించాడు. దూకుడుగా ఆడే క్రమంలో షాబాజ్ విసిరిన పదో ఓవర్లో భారీ షాట్ ఆడబోయిన అతడు.. ఎక్స్‌ట్రా కవర్ వద్ద అవేశ్‌కు క్యాచ్ ఇవ్వడంతో లక్నో ఊపిరి పీల్చుకుంది. కానీ అప్పటికే జరగాల్సిన నష్టం జరిగిపోయింది.

చెన్నై ఇన్నింగ్స్ 3.5 వద్ద క్రీజులోకి వచ్చినప్పుడు ఆ జట్టు స్కోరు 45/1 ఉండగా ఉర్విల్ నిష్క్రమించే (9.2 ఓవర్లకు) సమయానికి 126/2తో తిరుగులేని స్థితిలో నిలిచింది. 34 బంతుల వ్యవధిలో రుతురాజ్‌తో కలిసి అతడు 81 రన్స్ జోడించగా అందులో చెన్నై సారథి చేసినవి 16 రన్స్ మాత్రమే. ఉర్విల్ ఔట్ అయ్యాక రుతురాజ్, కార్తీక్ (20), బ్రెవిస్ (10) కూడా నిష్క్రమించడంతో చెన్నై కాస్త ఆందోళనకు గురైంది. చివరి 3 ఓవర్లలో ఆ జట్టు విజయానికి 30 రన్స్ అవసవరమవగా ప్రశాంత్ వీర్ (18 నాటౌట్), శివమ్ దూబె (15 నాటౌట్) ఎలాంటి సంచలనాలకు తావివ్వకుండా సీఎస్‌కేను విజయతీరాలకు చేర్చారు.

### ఇంగ్లిస్ దంచినా..

చెన్నైకి ఉర్విల్ మాదిరిగానే లక్నో ఇన్నింగ్స్‌లో ఇంగ్లిస్ సైతం ధనాధన్ ఆటతో రెచ్చిపోయాడు. 6, 4, 4తో దంచుడుకు ముహూర్తం పెట్టిన ఈ ఆసీస్ హిట్టర్.. మార్ష్ (10)తో కలిసి ఇన్నింగ్స్‌ను దూకుడుగా ఆరంభించాడు. ముకేశ్ ఓవర్లో మూడు ఫోర్లు, ఓ సిక్స్ బాదిన అతడు.. అకీల్ బౌలింగ్‌లోనూ అదే సీన్ రిపీట్ చేసి 17 బంతుల్లోనే హాఫ్ సెంచరీ బాదేశాడు. అవతలి ఎండ్‌లో మార్ష్ ప్రేక్షక పాత్ర పోషించగా ఇంగ్లిస్ మాత్రం చెన్నై బౌలర్లకు పట్టపగలే చుక్కలు చూపించాడు.

అన్షుల్ ఓవర్లో మార్ష్ నిష్క్రమించగా పూరన్ (1)ను నూర్ అహ్మద్ ఔట్ చేశాడు. 9 ఓవర్లకు 112/2తో పటిష్టంగానే కనిపించిన లక్నోకు ఓవర్టన్ షాకిచ్చాడు. పదో ఓవర్లో అతడు ఇంగ్లిస్‌తో పాటు పంత్ (15)నూ వెనక్కిపంపడంతో లక్నో స్కోరువేగం నెమ్మదించింది. ఆ తర్వాత స్పిన్నర్లు కట్టడిచేయడంతో 17 ఓవర్లకు 167/6గానే ఉంది. కానీ చివర్లో షాబాజ్ మెరుపులతో ఆ జట్టు ప్రత్యర్థి ఎదుట పోరాడగలిగే లక్ష్యాన్ని ఉంచగలిగింది.

1 ఐపీఎల్‌లో 13 బంతుల్లోనే అర్ధ శతకం సాధించినవారిలో ఉర్విల్.. జైస్వాల్‌తో కలిసి సంయుక్తంగా అగ్రస్థానంలో ఉన్నాడు.

1 ఈ లీగ్ చరిత్రలో ఎదుర్కొన్న తొలి 8 బంతుల్లోనే ఆరు సిక్సులు కొట్టిన తొలి బ్యాటర్ ఉర్విల్.

2 సీఎస్‌కేకు ఇది రెండో అత్యధిక ఛేదన. గతంలో ఆ జట్టు బెంగళూరుపై 206 పరుగులను రెండుసార్లు ఛేదించింది. అదీగాక 2019 తర్వాత 180o టార్గెట్‌ను ఛేదించడం చెన్నైకి ఇదే మొదటిసారి.

సంక్షిప్త స్కోర్లు

లక్నో: 20 ఓవర్లకు 203/8 (ఇంగ్లిస్ 85, షాబాజ్ 43లి, ఓవర్టన్ 3/36, అన్షుల్ 2/47);

చెన్నై: 19.2 ఓవర్లకు 208/5 (ఉర్విల్ 65, రుతురాజ్ 42, షాబాజ్ 2/30, దిగ్వేశ్ 2/45)

# బెంగళూరు ఉత్కంఠ విజయం..
# ముగిసిన ముంబై కథ

రాయ్‌పూర్: భారీ స్కోర్ల మ్యాచ్‌లతో విసిగిపోయిన ఐపీఎల్ అభిమానులకు ఆదివారం ముంబై ఇండియన్స్, రాయల్ చాలెంజర్స్ బెంగళూరు మధ్య రాయ్‌పూర్‌లో జరిగిన లో స్కోరింగ్ థ్రిల్లర్ ఉర్రూతలూగించింది. ఆఖరి బంతి వరకూ నరాలు తెగే ఉత్కంఠ నడుమ సాగిన పోరులో ఆర్‌సీబీ.. 2 వికెట్ల తేడాతో ముంబైని ఓడించి రెండు ఓటముల తర్వాత మళ్లీ గెలుపుబాట పట్టింది. స్వల్ప ఛేదనలో కృనాల్ పాండ్యా (46 బంతుల్లో 73, 4 ఫోర్లు, 5 సిక్సులు) మ్యాచ్ విన్నింగ్ ఇన్నింగ్స్ ఆడటంతో లక్ష్యాన్ని బెంగళూరు సరిగ్గా 20 ఓవర్లలో 8 వికెట్లు కోల్పోయి సాధించింది. మొదట భువనేశ్వర్ కుమార్ (4/23) బెంబేలెత్తించినా తిలక్ వర్మ (42 బంతుల్లో 57, 3 ఫోర్లు, 2 సిక్సులు), నమన్ ధీర్ (32 బంతుల్లో 47, 5 ఫోర్లు, 2 సిక్సులు) రాణించడంతో ముంబై 20 ఓవర్లలో 166/7 స్కోరు చేసింది. ఈ మ్యాచ్‌లో గెలుపుతో బెంగళూరు పాయింట్ల పట్టికలో అగ్రస్థానానికి చేరుకోగా ముంబై.. ప్లేఆఫ్స్ రేసు నుంచి ఎలిమినేట్ అయింది.



### ఆదుకున్న తిలక్, నమన్

భువీ విజృంభణతో మూడు ఓవర్లు ముగిసేసరికే 3 కీలక వికెట్లు కోల్పోయిన ముంబైని తిలక్, నమన్ ఆదుకున్నారు. తన మొదటి ఓవర్లోనే రికెల్టన్ (2)ను ఔట్ చేసిన భువనేశ్వర్.. మరుసటి ఓవర్లో రోహిత్ (22), సూర్యకుమార్‌నూ పెవిలియన్‌కు పంపి ముంబైకి షాకిచ్చాడు. ఈ క్రమంలో తిలక్, నమన్ జోడీ 10 ఓవర్ల పాటు క్రీజులో నిలిచి ముంబైకి గౌరవప్రదమైన స్కోరును అందించింది. నెమ్మదిగా ఆడిన ఈ ద్వయం.. నాలుగో వికెట్‌కు 82 రన్స్ జోడించింది. రసిఖ్.. నమన్‌ను బౌల్డ్ చేయడంతో ముంబై కథ మళ్లీ మొదటికొచ్చింది. తిలక్, జాక్స్ (10) క్రీజులో ఉన్నా భారీ షాట్లు ఆడలేకపోయారు.

### కృనాల్ పోరాటం

స్వల్ప ఛేదనే అయినప్పటికీ బౌలింగ్‌కు అనుకూలించిన పిచ్‌పై ఆర్‌సీబీ సైతం బెంబేలెత్తింది. దీపక్ చాహర్ వరుస ఓవర్లలో కోహ్లీని డకౌట్ చేయడంతో పాటు పడిక్కల్ (12)ను వెనక్కి పంపగా కార్బిన్ బాష్.. రజత్ పాటీదార్ (8)ను ఔట్ చేయడంతో ఆర్‌సీబీ కష్టాల్లో పడింది. బెతెల్, కృనాల్ క్రీజులో ఉన్నా 12 ఓవర్లకు ఆ జట్టు స్కోరు 94/3 మాత్రమే. ఆ మరుసటి ఓవర్లోనే బాష్.. బెతెల్ పనిపట్టి ఆ జట్టుపై ఒత్తిడితెచ్చే యత్నం చేశాడు. కానీ ఆ తర్వాతి ఓవర్లో కృనాల్, జితేశ్ 16 రన్స్ రాబట్టి గేర్ మార్చారు. కృనాల్ అర్ధశతకం పూర్తయ్యాక బాష్ 16వ ఓవర్లో జితేశ్, డేవిడ్‌ను డగౌట్‌కు చేర్చి మ్యాచ్‌ను రసవత్తరంగా మార్చేశాడు.

చివరి 18 బంతుల్లో ఆ జట్టు విజయానికి 30 రన్స్ కావాల్సిన దశలో ఘజన్‌ఫర్ బౌలింగ్‌లో కవర్స్ వద్ద నమన్, తిలక్ సమన్వయ లోపంతో క్యాచ్ జారవిడిచారు. ఇదే అదునుగా కృనాల్.. రెండు సిక్సులు బాదినా ఆఖరి బంతికి తిలక్‌కే క్యాచ్ ఇచ్చి పెవిలియన్ చేరాడు. 19వ ఓవర్లో బుమ్రా 3 పరుగులే ఇవ్వగా బవ.. షెఫర్డ్‌ను ఔట్ చేసి ముంబైలో ఆశలు రేపినా నాలుగో బంతిని భువీ సిక్స్‌గా మలవగా లాస్ట్‌బాల్‌కు రసిఖ్ (3లి) రెండు రన్స్ తీసి తన జట్టుకు అద్భుత విజయాన్ని అందించాడు.

### సంక్షిప్త స్కోర్లు

ముంబై: 20 ఓవర్లకు 166/7 (తిలక్ 57, నమన్ 47, భువనేశ్వర్ 4/23, షెఫర్డ్ 1/18);

బెంగళూరు: 20 ఓవర్లకు 167/8 (కృనాల్ 73, బెతెల్ 27, బాష్ 4/26, చాహర్ 2/33)

# దీపిక బృందానికి పసిడి

### ఫైనల్‌లో చైనాను చిత్తుచేసిన భారత రికర్వ్ జట్టు



షాంఘై: ప్రపంచకప్ ఆర్చరీ స్టేజ్-2 టోర్నీలో భారత మహిళల రికర్వ్ జట్టు మరోసారి సంచలన ప్రదర్శనతో అదరగొట్టింది. వెటరన్ ఆర్చర్ దీపిక కుమారి నేతృత్వంలోని అంకితా భకత్, కుంకుమ్ మోహాద్‌తో కూడిన భారత బృందం.. ఫైనల్‌లో 5-4తో టైటిల్ ఫేవరెట్లుగా ఉన్న చైనాను ఓడించి స్వర్ణం గెలుచుకుంది. నాలుగు సెట్లలో ఇరుజట్ల స్కోర్లు 4-4తో సమమవగా షూటాఫ్ ద్వారా తేలిన ఫలితంలో భారత ఆర్చర్లు ఏకాగ్రత కోల్పోకుండా పసిడిని గురిచూసి కొట్టారు.


తొలి సెట్‌లో 54-53 (2 సెట్ పాయింట్లు)తో ఆధిక్యంలో నిలిచిన భారత అమ్మాయిలు.. తర్వాత రెండు సెట్లలో (52-55, 56-57 (చైనాకు 4 సెట్‌పాయింట్లు))తో వెనుకబడ్డారు. కానీ ఆఖరి సెట్‌లో 54-53తో భారత్ ఖాతాలో మరో రెండు సెట్ పాయింట్లు చేరడంతో షూటాఫ్ అనివార్యమైంది.

షూటాఫ్‌లో దీపిక బృందం.. 28 పాయింట్లు స్కోరు చేయగా చైనా 26 మాత్రమే కొట్టగలిగింది. భారత రికర్వ్ మహిళల జట్టుకు మూడేండ్ల తర్వాత ఇదే తొలి పతకం. దీపికకు మాత్రం ప్రపంచకప్‌లలో ఇది ఏకంగా 12వ మెడల్. ఈ టోర్నీలో రికర్వ్ జట్టు ఏడు పతకాలు గెలువగా ఆ ఏడింటిలోనూ దీపిక ఉండటం గమనార్హం.

# తనిష్క్‌కు స్వర్ణం, రజతం

భోపాల్‌లో జరుగుతున్న కుమార్ సురేంద్ర సింగ్ షూటింగ్ ఛాంపియన్‌షిప్‌లో హైదరాబాదీ యువ షూటర్ కొడవలి తనిష్క్ మురళీధర్ రెండు పతకాలతో మెరిశాడు. 25 మీటర్స్ స్టాండర్డ్ పిస్టోల్ జూనియర్ మెన్స్ ఈవెంట్‌లో స్వర్ణంతో సత్తాచాటిన ఈ కుర్రాడు.. 25 మీటర్స్ స్టాండర్డ్ పిస్టోల్ మెన్స్ ఈవెంట్‌లోనూ రజతం గెలిచాడు. గచ్చిబౌలిలోని గన్ ఫర్ గ్లోరీ షూటింగ్ అకాడమీలో శిక్షణ తీసుకుంటున్న తనిష్క్ ఈ సందర్భంగా మాట్లాడుతూ.. దేశవ్యాప్తంగా అంతర్జాతీయస్థాయి షూటర్లు పోటీపడే ఈ టోర్నీలో రాష్ట్రానికి రెండు పతకాలు సాధించడం గర్వంగా ఉందని తెలిపాడు.

# పెద్ది ట్రైలర్ కు ముహూర్తం ఫిక్స్




గ్లోబల్ స్టార్ రామ్ చరణ్, బాలీవుడ్ బ్యూటీ జాన్వీ కపూర్ జంటగా నటిస్తున్న పాన్-ఇండియా చిత్రం 'పెద్ది'. బుచ్చి బాబు సానా దర్శకత్వంలో ఎంతో ప్రతిష్ఠాత్మకంగా తెరకెక్కుతున్న ఈ సినిమాపై భారీ అంచనాలు నెలకొన్నాయి. తాజాగా ఈ చిత్రానికి సంబంధించిన ఓ కీలక అప్‌డేట్ వెలువడింది. సినిమా ట్రైలర్‌ను మే 16న భోపాల్‌లో అత్యంత వైభవంగా విడుదల చేసేందుకు చిత్ర యూనిట్ సన్నాహాలు చేస్తోంది.ఐఈ ట్రైలర్ ఆవిష్కరణ కార్యక్రమాన్ని భారీ ఎత్తున నిర్వహించనున్నారు. హీరో రామ్ చరణ్, హీరోయిన్ జాన్వీ కపూర్‌తో పాటు దర్శకుడు బుచ్చి బాబు, నిర్మాతలు వెంకట సతీష్ కిలారు, సుకుమార్ తదితరులు ఈ వేడుకలో పాల్గొంటారు. ఈ ఈవెంట్‌లో ప్రత్యేక ఆకర్షణగా సంగీత దిగ్గజం ఏఆర్ రెహమాన్ లైవ్ పెర్ఫార్మెన్స్ ఇవ్వనున్నట్టు సమాచారం. ఈ లేటెస్ట్ కబురు సినిమాపై మరింత ఆసక్తిని పెంచుతోంది. గ్రామీణ నేపథ్యంలో సాగే స్పోర్ట్స్ యాక్షన్ డ్రామాగా 'పెద్ది' రూపొందుతోంది. ఈ చిత్రంలో రామ్ చరణ్ క్రికెటర్, రెజ్లర్ (పహిల్వాన్) రెండు విభిన్న క్రీడలకు సంబంధించిన పాత్రలో కనిపించనున్నారు. ఇప్పటికే విడుదలైన 'చికిరి చికిరి' పాట, టీజర్‌లో చరణ్ క్రికెటర్‌గా కనిపించగా, పుట్టినరోజున విడుదల చేసిన 'పెద్ది పహల్వాన్' క్లిప్‌లో ఆయన బాడీ ట్రాన్స్‌ఫర్మేషన్, కుస్తీ లుక్ అందరినీ ఆకట్టుకుంది. ఈ చిత్రంలో కన్నడ స్టార్ శివ రాజ్‌కుమార్, జగపతి బాబు, బోమన్ ఇరానీ, దివ్యేందు శర్మ కీలక పాత్రలు పోషిస్తున్నారు. శ్రుతి హాసన్‌తో రామ్ చరణ్‌కు ఓ స్పెషల్ సాంగ్ కూడా ఉండనున్నట్టు తెలుస్తోంది. 'పెద్ది' చిత్రం తెలుగు, హిందీ, తమిళం, మలయాళం, కన్నడ భాషల్లో ప్రపంచవ్యాప్తంగా జూన్ 4న విడుదల కానుంది. జూన్ 3న ప్రీమియర్స్ ప్రదర్శించనున్నారు.

# సమంత సంచలన నిర్ణయం!



టాలీవుడ్ స్టార్ హీరోయిన్ సమంత ఓ సంచలన నిర్ణయం తీసుకున్నట్లు తెలుస్తోంది. దశాబ్ద కాలానికి పైగా అగ్ర హీరోల సరసన గ్లామరస్ పాత్రల్లో మెప్పించిన అమ్మడు కెరీర్‌ను సరికొత్త మార్గంలోకి మళ్లించాలని భావిస్తున్నారు. ఇకపై కమర్షియల్ సినిమాలకు, పాటలకే పరిమితమయ్యే పాత్రలకు దూరంగా ఉండాలని నిశ్చయించుకున్నట్లు తెలుస్తోంది. సమంత తీసుకున్న నిర్ణయం వెనుక బలమైన ఉద్దేశ్యం కనిపిస్తోంది. -సినిమాలో కథే అసలైన హీరో అని ఆమె బలంగా నమ్ముతున్నారు. స్టార్ హీరోల ప్రాజెక్టులలో భాగం కావడం కంటే నటిగా తనలోని ప్రతిభను నిరూపించుకునే అవకాశం ఉన్న పాత్రలకే ప్రాధాన్యత ఇవ్వాలని భావిస్తున్నారు. ప్రస్తుతం సమంత ప్రధాన పాత్రలో -మా ఇంటి బంగారం- అనే చిత్రం తెరకెక్కుతోన్న సంగతి తెలిసిందే. ఓ రకంగా ఈ చిత్రమే కొత్త ప్రయాణానికి పునాదిగా కనిపిస్తోంది. ఇది పూర్తిగా స్త్రీ ప్రధాన కథాంశంతో రూపొందుతున్న సినిమా. ఒక సామాన్య మహిళ ఎదుర్కొనే సవాళ్లు, ఆమె సాధించే విజయాల చుట్టూ కథ తిరుగుతుందని సమాచారం. టైటిల్ వినడానికి సాఫ్ట్‌గా ఉన్నా? సినిమాలో సమంత పాత్ర చాలా పవర్‌ఫుల్‌గా ఆలోచింపజేసే విధంగా ఉంటుందని యూనిట్ పేర్కొంటోంది. గతంలో కూడా సమంత -యూ-టర్న్-, -ఓ బేబీ-, -యశోద- వంటి లేడీ ఓరియెంటెడ్ సినిమాల్లో సత్తా చాటారు.

వాటిలో రెండు చిత్రాలు బాక్సాఫీస్ వద్ద విజయం సాధించడమే కాకుండా సమంతకు సోలో మార్కెట్‌ను సంపాదించి పెట్టాయి. ఆ ధైర్యంతోనే సామ్ పూర్తి ఫోకస్‌ను మహిళా ప్రధాన చిత్రాల పైకి మళ్లించారు. కేవలం గ్లామర్ పాత్రలకే పరిమితం కాకుండా? సమాజంలో మహిళల స్థానాన్ని ప్రతిబింబించే పాత్రలను ఎంచుకోవడం సమంత తీసుకున్న సాహసోపేత నిర్ణయం. ఈ నిర్ణయం వల్ల టాలీవుడ్‌లో కొత్త మార్పులు వచ్చే అవకాశం ఉంది. అగ్ర కథానాయికలు ఇలాంటి నిర్ణయాలు తీసుకున్నప్పుడు రచయితలు కూడా మహిళల దృక్కోణంలో బలమైన కథలను రాయడానికి ఉత్సాహం చూపిస్తారు.



# పొట్టి మిడ్డీలో ఖుషీ కపూర్ మైండ్ బ్లాక్ ఫోజులు!



వాలు చూపులతో మతులు చెడగొడుతోంది.. ఒంపుసొంపులతో గుబులు పెంచుతోంది..! నటవారసురాలు ఖుషీ కపూర్ ఇప్పుడు సోషల్ మీడియాలో హాట్ టాపిక్. రెగ్యులర్ ఫోటోషూట్లలో స్ట్రైకింగ్ ఫోజులతో మతులు చెడగొడుతున్న ఈ అమ్మడు.. తన అక్క జాన్వీ కపూర్‌కే గట్టి పోటీ ఇస్తోంది. తాజాగా ఖుషీ ఒక అదిరిపోయే ఫోటోషూట్‌తో అభిమానుల ముందుకు వచ్చింది. ఐదున్నర అడుగుల ఎత్తు.. కర్వీ సొగసులతో కుర్రకారును కట్టిపడేస్తున్న ఈ భామ పొట్టి మిడ్డీలో తన పొడవాటి కాళ్ళ సౌందర్యాన్ని .. థై సొగసులను ఎలివేట్ చేస్తూ ఇచ్చిన ఫోజులు ఇంటర్నెట్‌ను షేక్ చేస్తున్నాయి. నేటి జెన్ జెడ్ యువతలో ఖుషీ కపూర్ డ్యాషింగ్ స్టైల్‌కు విపరీతమైన క్రేజ్ ఉంది. శ్రీదేవి చిన్న కుమార్తెగా ఇండస్ట్రీలోకి అడుగుపెట్టినా నెమ్మదిగా తనకంటూ ఒక ప్రత్యేకమైన -గ్లామర్ ఐకాన్- ఇమేజ్‌ను సంపాదించుకుంది. కేవలం అందాల ప్రదర్శనకే పరిమితం కాకుండా.. విలక్షణమైన పాత్రలను ఎంచుకుంటూ తన కెరీర్ ప్రయాణాన్ని పక్కా ప్లానింగ్‌తో సాగిస్తోంది. 2020లో -స్పీక్ అప్- అనే లఘు చిత్రంతో ప్రారంభమైన ఖుషీ ప్రయాణం ఇప్పుడు బాలీవుడ్ లో కెరీర్ జర్నీకి సహకరిస్తోంది. ఆరంభం కొన్ని శకునములు కలిసి రాకపోయినా.. భవిష్యత్ లో ఎలా ఉండాలో ఎలాంటి ఎంపికలతో ముందుకు సాగాలో ఇప్పటికే నేర్చుకుంది.

ఖుషీ కపూర్ 2023లో జోయా అక్తర్ దర్శకత్వంలో వచ్చిన నెట్‌ఫ్లిక్స్ చిత్రం -ది ఆర్చీస్-తో కెరీర్ ప్రారంభించింది. ఇందులో బెట్టీ కూపర్ పాత్రలో కనబరిచిన నటన- స్క్రీన్ ప్రెజెన్స్ విమర్శకుల ప్రశంసలు అందుకున్నాయి. ఒక స్టార్ కిడ్‌గా భారీ అంచనాల మధ్య డిజిటల్ అరంగేట్రం చేసిన ఖుషీ.. తనకంటూ ఒక సొంత ఇమేజ్‌ను క్రియేట్ చేసుకోవడంలో సక్సెస్ అయ్యింది. కేవలం వెండితెరపైనే కాకుండా -ఫ్యాబులస్ లైవ్స్ ఆఫ్ బాలీవుడ్ వైవ్స్- వంటి పాపులర్ షోలలో కూడా మెరిసి ప్రేక్షకులకు చేరువయ్యింది.

# మిల్కీ వైట్ బ్యూటీ.. జస్ట్ వ్వావ్ స్టన్నింగ్

మిల్కీ వైట్ బ్యూటీ తమన్నా భాటియా తన లేటెస్ట్ ఫోటోషూట్‌తో సోషల్ మీడియాను షేక్ చేస్తోంది. వైట్ టాప్ - డెనిమ్ జీన్స్‌లో ఈ ముంబై భామ అదిరిపోయే ఫోజులతో చెలరేగిపోయింది. లూజ్‌గా వదిలేసిన ఫ్రీస్టైల్ హెయిర్.. క్రీగంటి చూపులతో కవ్విస్తూ.. అలా సొగసుగా గోళ్లు కొరుకుతూ మిల్కీ ఇచ్చిన ఫోజులు కుర్రకారు గుండెల్లో సెగలు పుట్టిస్తున్నాయి. నడుము సొగసును ఎలివేట్ చేసేలా టాప్‌ను నెమ్మదిగా జరుపుతూ.. వెనక్కి చేతులు మడిచి సోగ్గా నిలబడి తమన్నా ఇచ్చిన స్టిల్స్ ఇప్పుడు నెట్టింట వైరల్ అవుతున్నాయి. ముఖ్యంగా ఆ చినుగుల డెనిమ్ జీన్.. నడుము - థై భాగంలో కర్వ్‌లను హైలైట్ చేసేలా కత్తిరించిన తీరు ఆ ఫ్యాషనిస్టా ఐడియాకు ఫిదా అవ్వాల్సిందే.

ఈ ఫోటోలపై సోషల్ మీడియాలో ప్రశంసల జల్లు కురుస్తోంది. తమన్నా స్వయంగా -మై మామా గేవ్ ఇట్ టు మీ- అంటూ క్యాప్షన్ ఇవ్వగా... సెలబ్రిటీలు కూడా ఫిదా అయిపోతున్నారు. ప్రముఖ నటి కుశా కపిల, షిబానీ అక్తర్ వంటి వారు తమన్నా లుక్‌ను చూసి -అబ్సెస్డ్-, -జస్ట్ వ్వావ్.. స్టన్నింగ్- అంటూ కామెంట్లతో ముంచెత్తారు. ప్రియుడు విజయ్ వర్మతో బ్రేకప్ అయ్యాక తమన్నా తన పూర్తి సమయాన్ని కెరీర్‌పైనే వెచ్చిస్తోందని.., ఈ గ్లామర్ ఫోటోషూట్లు తన కొత్త ప్రయాణానికి సంకేతాలని ఇండస్ట్రీ వర్గాల్లో చర్చ నడుస్తోంది.

# ‘స్మార్ట్’ గా ఆలోచిస్తే గృహ రుణాల్లో బోలెడు ఆదా

సొంతింటిని సమకూర్చుకోవడం ప్రతి ఒక్కరి కల. ఎక్కువ మందికి ఏదో ఒక బ్యాంకు లేదా గృహ ఫైనాన్స్ కంపెనీ (హెచ్‌ఎఫ్‌సీ) నుంచి గృహ రుణం తీసుకుంటే గానీ ఈ కల నెరవేరదు. ఈ రుణాలు తీసుకునే ముందే కొద్దిగా తెలివిగా (స్మార్ట్) ఆలోచిస్తే బోలెడు ప్రయోజనాలు. ఆ స్మార్ట్ ఆలోచనలు ఏంటో తెలుసుకుందాం.



## చెల్లింపు కాలపరిమితి

గృహ రుణాలు తీసుకునేటప్పుడు చెల్లింపు కాలపరిమితి కూడా ముఖ్యమే. ఈ కాలపరిమితి చెల్లింపు సామర్థ్యాన్ని బట్టి వీలైనంత వరకు తక్కువగా ఉండడమే మంచిది. రుణ చెల్లింపుల కోసం ఎక్కువ కాలపరిమితిని ఎంచుకోవడం వల్ల ఈఎంఐల భారం తగ్గినా, ఆఖరికి చూస్తే వడ్డీ చెల్లింపుల భారం భారీగా ఉంటుంది. ఒకవేళ ఎక్కువ కాలాన్ని ఎంచుకున్నా, బోనసలు లేదా ఏవైనా ఆస్తుల అమ్మకం ద్వారా పెద్దమొత్తంలో లాభా లు వస్తే ఆ మొత్తాన్ని గృహ రుణ ముందస్తు చెల్లింపులకు ఉపయోగించండి. దానివల్ల హోమ్ లోన్ త్వరగా తీరిపోవడంతో పాటు వడ్డీల భారమూ తగ్గుతుంది.

ఉదాహరణ: ఒక వ్యక్తి 8 శాతం వడ్డీ రేటుతో రూ.కోటి గృహ రుణంగా తీసుకున్నాడనుకుందాం. ఈ రుణాన్ని 15 సంవత్సరాల్లో చెల్లిస్తే నెలకు రూ.95,600 చొప్పున గడువు పూర్తయ్యే సరికి చెల్లించే వడ్డీ మొత్తం రూ.72 లక్షలు అవుతుంది. అదే 25 ఏళ్ల చెల్లింపు కాల పరిమితిని ఎంచుకుంటే నెలకు రూ.77,200 ఈఎంఐ చొప్పున పాతికేళ్లలో అతను చెల్లించే వడ్డీ మొత్తమే రూ.1.32 కోట్లు అవుతుంది. ఇక్కడ 15 సంవత్సరాల కాలపరిమితిలో ఈఎంఐల భారం ఎక్కువగా అనిపించినా, వడ్డీగా చెల్లించే మొత్తం రూ.72 లక్షలు మాత్రమే. అదే పాతికేళ్ల చెల్లింపును ఎంచుకుంటే ఈఎంఐల భారం తగ్గినా, వడ్డీ చెల్లింపుల భారం మాత్రం అసలును మించిపోయింది.

## స్థోమతకు తగ్గట్టే రుణాలు

ఇటీవల గృహ రుణాల మార్కెట్లోనూ పోటీ పెరిగింది. దీంతో మంచి క్రెడిట్ స్కోరు ఉన్న వ్యక్తుల వివరాలు సేకరించి మా దగ్గర తీసుకుంటే.. మీ వార్షిక ఆదాయం కంటే ఐదారు రెట్లు గృహ రుణంగా ఇస్తామని బ్యాంకులు, హెచ్‌ఎఫ్‌సీలు ఊదరగొడుతుంటాయి. చూసేందుకు ఈ ఆఫర్లు ఆకర్షణీయంగానే ఉంటాయి. గృహ రుణాలను ఎప్పుడు అర్హతను బట్టిగాక, చెల్లింపు స్థోమతను బట్టి తీసుకోవాలి. నెలవారీ ఖర్చులు, ఇప్పటికే ఉన్న రుణ చెల్లింపులు, జీవిత అవసరాలు, పిల్లల చదువులు, రిటైర్మెంట్ పొదుపు–పెట్టుబడులు, అత్యవసర ఖర్చుల కోసం చేసే పొదుపు వంటి అంశాలను పరిగణనలోకి తీసుకుని మాత్రమే గృహ రుణం ఎంత తీసుకోవాలి అనే విషయం నిర్ణయించుకోవాలి. ఈఎంఐ చెల్లింపుల భారం నెలవారీ నికర ఆదాయంలో 35 నుంచి 40 శాతం మించకుండా చూసుకుంటే మంచిది. అంతకుమించితే మాత్రం ఊహించని ఖర్చులు తలెత్తినప్పుడు తీవ్ర ఆర్థిక కష్టాలు ఎదుర్కోవాల్సి వస్తుంది.



## సహ రుణ గ్రహీత

ఒక్కోసారి ఇల్లు లేదా ఫ్లాట్ కొనేందుకు అవసరమైనంత స్థాయిలో మనకు గృహ రుణం లభించకపోవచ్చు. అలాంటప్పుడు కుటుంబ సభ్యుల్లో నెలవారీ ఆదాయం ఉన్న ఎవరో ఒకరిని సహ రుణ గ్రహీతగా (కో బారోయర్) ఎంచుకోవచ్చు. ఇలా చేయడం వల్ల రుణ అర్హత పెరగడంతో పాటు మంచి ప్రాపర్టీ కొనుక్కునే అవకాశం ఏర్పడుతుంది. రుణ చెల్లింపుల భారం ఇద్దరి మీద ఉంటుంది కాబట్టి ఈఎంఐల చెల్లింపుల భారమూ తగ్గుతుంది. ఇలా చేయడం వల్ల కో బారోయర్లు ఇద్దరికీ పాత పన్ను విధానం కింద ఆదాయ పన్ను ప్రయోజనాలూ లభిస్తాయి. అయితే ఇద్దరిలో ఏ ఒక్కరు ఈఎంఐల చెల్లింపుల్లో విఫలమైనా, ఆ ప్రభావం ఇద్దరి క్రెడిట్ స్కోరును దెబ్బతీస్తుంది.

## ఎంపికలో జాగ్రత్తలు

కొనే ఇంటిని ఎంపిక చేసుకునేటప్పుడు ధరలు బేరీజు వేసుకున్నట్టే, గృహ రుణా లు తీసుకునేటప్పుడు అనేక విషయాలు జాగ్రత్తగా గమనించాలి. ముఖ్యంగా వడ్డీ రేటు, ప్రాసెసింగ్ ఫీజులు, ప్రీపేమెంట్ చార్జీలు, రుణ చెల్లింపు కాలపరిమితులను క్షుణ్ణంగా పోల్చి చూసుకోవాలి. వడ్డీ రేటు అర శాతం తగ్గినా, దీర్ఘకాలంలో వడ్డీ రూపంలో చాలా ఆదా అవుతుంది. వడ్డీ రేటులో కూడా ఫిక్స్‌డ్ లేక ఫ్లోటింగ్ వడ్డీ రేటా అనేది ముందే నిర్ణయించుకోవాలి. ఫ్లోటింగ్ వడ్డీ రేటైతే ఆర్‌బీఐ రెపో రేటు మార్చినప్పుడల్లా మీ గృహ రుణ వడ్డీ రేటు మారుతుంది. అదే ఫిక్స్‌డ్ వడ్డీ రేటైతే ఆర్‌బీఐ రెపో రేటు తగ్గించినా, బ్యాంకులు ఆ ప్రయోజనాన్ని రుణ గ్రహీతలకు బదిలీ చేసేందుకు చాలా కాలం పడుతుంది. వడ్డీ రేటు, ప్రాసెసింగ్ ఫీజు, ప్రీపేమెంట్ చార్జీలతో పాటు ఖాతాదారులకు బ్యాంకు సకాలంలో అందించే సేవలు కూడా ముఖ్యమే.

## రుణగ్రహీత బాధ్యత

తీసుకున్న గృహ రుణాన్ని సకాలంలో చెల్లించడం రుణ గ్రహీత బాధ్యత. ఈఎంఐల చెల్లింపుల్లో ఏ మాత్రం విఫలమైనా దాని పర్యవసానాలు తీవ్రంగా ఉంటాయి. పెనాల్టీలతో పాటు అధిక వడ్డీల భారం పడుతుంది. వీటన్నిటికంటే పెద్ద నష్టం ఈఎంఐ ల చెల్లింపుల్లో ఏ మాత్రం ఆలస్యమైనా అది ఆయా వ్యక్తుల క్రెడిట్ స్కోరును దెబ్బతీస్తుంది. క్రెడిట్ స్కోరు దెబ్బతింటే కొత్త రుణాలు లేదా క్రెడిట్ కార్డులు తీసుకోవడం కష్టమవుతుంది. దీర్ఘకాలం పాటు ఈఎంఐలు చెల్లించ లేకపోతే బ్యాంకు ఆ ఇల్లు లేదా ఫ్లాట్‌ను స్వాధీనం చేసుకుని, తన బకాయిలు రాబట్టుకుంటుంది. ఇలాంటి పరిస్థితి రాకూడదనుకుంటే గృహ రుణాలు తీసుకునే వ్యక్తులు కనీసం 6 నుంచి 12 నెలల ఈఎంఐలకు సరిపడా అత్యవసర ఫండ్ ఏర్పాటు చేసుకోవాలి. చెల్లింపుల్లో తాత్కాలిక ఇబ్బందులు ఏర్పడితే బ్యాంకులకు ముందుగానే తెలియజేయడం మంచిది. అలాంటప్పుడు ఖాతాదారుడి ట్రాక్ రికార్డు ఆధారంగా బ్యాంకులు కూడా ఈఎంఐ చెల్లింపుల్లో కొంత ఊరట కల్పించే అవకాశం ఉంది.

# ఉద్యోగుల అవినీతి.. మూడేళ్లలో వెయ్యి మందిని తొలగించిన ఎయిరిండియా..

గత మూడు సంవత్సరాల్లో ఎయిరిండియా 1,000 మందికి పైగా ఉద్యోగులను విధుల నుంచి తొలగించినట్లు సంస్థ సీఈవో క్యాంప్‌బెల్ విల్సన్ వెల్లడించారు. నైతిక ఉల్లంఘనలు, ఉద్యోగ ప్రయోజనాల దుర్వినియోగం, అక్రమ చర్యల్లో పాల్గొన్నారనే కారణాలతో ఈ చర్యలు తీసుకున్నట్లు తెలిపారు. ఇటీవల ముంబైలో జరిగిన టౌన్‌హాల్ మీటింగ్‌లో సీఈవో క్యాంప్‌బెల్ ఈ విషయాన్ని వెల్లడించారు. కొందరు ఉద్యోగులు అదనపు లగేజీకి చార్జీలు లేకుండా అనుమతించడం, విమానాల నుంచి వస్తువులను అక్రమంగా తరలించడం వంటి చర్యలకు పాల్పడ్డారని క్యాంప్‌బెల్ పేర్కొన్నారు. ఎంప్లాయి లీజర్ ట్రావెల్ పాలసీని కూడా వందలాది మంది ఉద్యోగులు దుర్వినియోగం చేశారని తెలిపారు. ఎవరూ చూడకపోయినా సరైన విధంగా వ్యవహరించడం ఉద్యోగుల బాధ్యతన్నారు. సంస్థలో ప్రతి సంవత్సరం వందలాది మంది ఉద్యోగులపై క్రమశిక్షణా చర్యలు తీసుకుంటున్నామని చెప్పారు పశ్చిమాసియాలో పరిస్థితులు చక్కబడకపోతే ఈ ఏడాది కూడా కఠిన పరిస్థితులు తప్పవని అన్నారు (Tata Group Air India). టాటా గ్రూప్‌నకు చెందిన ఎయిరిండియాలో ప్రస్తుతం సుమారు 24,000 మంది ఉద్యోగులు పనిచేస్తున్నారు. ఆర్థిక ఒత్తిళ్లు, పెరుగుతున్న ఖర్చులు, అంతర్జాతీయ విమానయాన రంగంలోని సవాళ్ల మధ్య సంస్థ ఖర్చు నియంత్రణ చర్యలను కఠినతరం చేసినట్లు సమాచారం.




# సింగరేణి భవిష్యత్తుకు 9 కొత్త గనులు

బొగ్గు ఉత్పత్తిలో అగ్రగామి సంస్థల్లో ఒకటైన సింగరేణి ఉజ్వల భవిష్యత్తు కోసం మరో 9 గనులను ప్రారంభించనుంది. ఈ ఏడాది మూడు, వచ్చే ఏడాది రెండు కొత్త గనులతోపాటు పాత గనుల సామర్థ్యాన్ని భారీగా పెంచుకోవాలని లక్ష్యంగా పెట్టుకుంది. ఈ తొమ్మిది కొత్త ప్రాజెక్టులు చేపట్టేందుకు సంస్థ కేంద్ర బొగ్గు, అటవీ, పర్యావరణ శాఖల అనుమతికి ప్రతిపాదనలు సమర్పించింది. ఇప్పటికే కొత్తగూడెంలో వీకే కోల్‌మైన్ అనుమతులు లభించాయి. ఈ గని మట్టి తొలగింపు పనులు నడుస్తుండగా, త్వరలోనే బొగ్గు వెలికితీతను ప్రారంభించనున్నారు. కొత్త బొగ్గు గనులపై సింగరేణి సీఎండీ బుద్ధ ప్రకాశ్ జ్యోతి సమీక్షను నిర్వహించారు. కొత్త ప్రాజెక్టులు అందుబాటులోకి వస్తే 20 ఏండ్ల పాటు బొగ్గు ఉత్పత్తి జరగనుందన్నారు. 2027–28 ఆర్థిక సంవత్సరంలో సింగరేణిలో నాలుగు గనులు మూతపడుతుండగా, దీంతో 12.51 మిలియన్ టన్నుల బొగ్గు ఉత్పత్తి నిలిచిపోనున్నది. దీంతో కొత్తగా ప్రారంభించే గనుల ద్వారా ఈ లోటును భర్తీచేసుకునే అవకాశమేర్పడనుంది. గనుల ప్రారంభానికి, అనుమతులు పొందేందుకు అన్ని చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.



## కొత్త ప్రాజెక్టులు -- బొగ్గు వెలికితీల లక్ష్యం

వీకే కోల్‌మైన్, కొత్తగూడెం, 190 మిలియన్ టన్నుల బొగ్గు వెలికితీత లక్ష్యం

జేకే ఓపెన్‌కాస్ట్ (ఇల్లందు) 19.68 మిలియన్ టన్నులు

రామగుండం ఓసీ–1 విస్తరణ (రామగుండం –3 ఏరియా), 181. 60 మిలియన్ టన్నుల వెలికితీతలక్ష్యం

గోలేటి ఓపెన్‌కాస్ట్ (బెల్లంపల్లి ఏరియా), 38.98 మిలియన్‌టన్నులు లక్ష్యం

మణుగూరు ఓపెన్‌కాస్ట్ ఎక్స్‌టెన్షన్ 40.45 మిలియన్ టన్నులు

ఆర్‌కేపీ ఓపీసీ ఫేజ్ –2 (మందమర్రి), 34.42 మిలియన్ టన్నులు

పీకే కోల్‌మైన్, కొండాపూర్ (మణుగూరు), 62 మిలియన్ టన్నులు

భూపాలపల్లిలో మరో గని

# ఫోన్ ధరలకు కళ్లెం.. క్వాల్‌కామ్ నయా చిప్‌సెట్లు

టెక్నాలజీ దిగ్గజం క్వాల్‌కామ్.. మధ్య శ్రేణి ప్రీమియం, దిగువ శ్రేణిలో మొబైల్ ఫోన్ల కోసం కొత్త తరం చిప్‌సెట్లను తీసుకొచ్చింది. పెరుగుతున్న ఫోన్ల ధరలపై ఆందోళనల నేపథ్యంలో ఈ నయా చిప్‌లు ప్రాధాన్యాన్ని సంతరించుకున్నాయి. కాగా, స్నాప్‌డ్రాగన్ 6 జెన్ 5, స్నాప్‌డ్రాగన్ 4 జెన్ 5 చిప్‌సెట్లు.. బ్యాటరీ లైఫ్‌ను పెంచుతాయని, మొబైల్ పనితీరును మెరుగుపరుస్తాయని, అడ్వాన్స్ కనెక్టివిటీకి మద్దతిస్తాయని క్వాల్‌కామ్ టెక్నాలజీస్ సీనియర్ ఉపాధ్యక్షుడు క్రిస్ పాట్రిక్ తెలిపారు. ‘చిప్‌ల సరఫరా పరిమితమైంది. డివైజ్‌ల విలువ పెరిగిపోతున్నది. ఈ తరుణంలో యూజర్ల అవసరాలకు తగ్గట్టుగా అందుబాటు ధరల్లో ఏఐ వినియోగానికి సరిపడే చిప్‌సెట్లను మొబైల్ తయారీ కంపెనీల కోసం ఆవిష్కరించాం’ అని ఈ సందర్భంగా తెలిపారు. కెమెరా, గేమింగ్ ఎక్స్‌పీరియన్స్ మొదలగునవి బాగుంటాయన్నారు. మొత్తానికి చైనా స్మార్ట్‌ఫోన్ల తయారీదారులు ఒప్పో, రియల్‌మీ, షియామీ తదితర సంస్థలతో క్వాల్‌కామ్ ఒప్పందాలు కుదుర్చుకున్న నేపథ్యంలో ఈ ఆధునిక చిప్‌లతో కొత్త మాడళ్ల రేట్లు తగ్గొచ్చు అంటున్నారు.



# హనుమాన్ స్వాముల సహకారంతో ఆలయం సుందరీకరణ



జనత న్యూస్ బెజ్జంకి : మండలంలోని బేగంపేట గ్రామంలో గల పాత హనుమాన్ దేవాలయాన్ని హనుమాన్ జయంతిని పురస్కరించుకొని హనుమాన్ మాలధారణ స్వాములు సంయుక్తంగా సొంత ఖర్చులతో ఆలయాన్ని సుందరీకరించారు. ఈ సందర్భంగా హనుమాన్ ఆలయ సేవకులు నార్ల బాలచంద్రం మాట్లాడుతూ, ఎంతో మహిమగల ఈ హనుమాన్ ఆలయాన్ని గ్రామస్తులు అత్యంత భక్తిశ్రద్ధలతో దర్శించుకుంటారని, ఈ ఆలయంలో కొలువుదీరిన హనుమాన్ విగ్రహం ప్రతిష్టాపన కాకతీయులు, శాతవాహనుల కాలంలో జరిగినట్టు గ్రామ పూర్వికులు చర్చించుకున్నట్లు పేర్కొన్నారు. ప్రతి ఏటా శ్రావణమాసంలో గ్రామస్తులు పెద్ద ఎత్తున భక్తిశ్రద్ధలతో ఆలయాన్ని దర్శించుకుంటారని, అలాగే హనుమాన్ పెద్ద జయంతి సందర్భంగా ప్రతి ఏటా హనుమాన్ మాల ధారణ స్వాములు ఆలయ అభివృద్ధికి సహకరిస్తుంటారని , వారికి వారి కుటుంబాలకు హనుమాన్ అండదండలు నిరంతరం ఉంటాయని పేర్కొన్నారు.

# బీసీలను పట్టించుకోని ప్రధాని



## మోదీ రాజీనామా చేయాలి

## హుస్నాబాద్‌లో అఖిలపక్షం ఆధ్వర్యంలో భారీ ధర్నా..

## గంటపాటు నిలిచిన ట్రాఫిక్

హుస్నాబాద్: బీసీల సమస్యల పట్ల కేంద్ర ప్రభుత్వానికి ఏమాత్రం చిత్తశుద్ధి లేదని, తక్షణమే ప్రధాని నరేంద్ర మోదీ తన పదవికి రాజీనామా చేయాలని అఖిలపక్ష నాయకులు డిమాండ్ చేశారు. బీసీ నేత వి.హనుమంతరావు హైదరాబాద్‌లో చేపట్టిన ఆమరణ నిరాహార దీక్షకు మద్దతుగా ఆదివారం హుస్నాబాద్ పట్టణంలో పార్టీలకతీతంగా బీసీలు భారీ ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా రహదారిపై పెద్ద ఎత్తున బైఠాయించడంతో సుమారు గంటపాటు వాహనాలు ఎక్కడికక్కడే నిలిచిపోయాయి. ఈ సందర్భంగా బీసీ జేఏసీ నాయకులు మేకల వీరన్న యాదవ్, మాజీ ఎంపీపీ ఆకుల వెంకట్ తదితరులు మాట్లాడుతూ ప్రధాని మోదీకి బీసీల పట్ల నిజాయితీ ఉంటే మండల కమిషన్, రోహిణి కమిషన్ నివేదికల ప్రకారం 50 శాతం రిజర్వేషన్లు వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు. సుమారు 13 ఏళ్లుగా రోహిణి కమిషన్ నివేదిక ప్రధాని టేబుల్ పైనే మగ్గిపోతోందని వారు ఆవేదన వ్యక్తం చేశారు. మహిళా రిజర్వేషన్ బిల్లులో బీసీలకు ప్రత్యేకంగా ఉప కోటా ఎందుకు కేటాయించడం లేదని కేంద్ర ప్రభుత్వాన్ని నిలదీశారు. దేశవ్యాప్తంగా జరుగుతున్న జనగణనలో బీసీ కులాల ప్రస్తావన లేకపోవడం వెనుక పెద్ద కుట్ర దాగి ఉందని నాయకులు ఆరోపించారు. దేశ రక్షణలో 90 శాతం మంది బీసీ, ఎస్సీ, ఎస్టీ వర్గాల వారే ఉన్నారని, దేశ సంపద సృష్టిలోనూ, అప్పులు తీర్చడంలోనూ ముందుండే బీసీలను రాజకీయంగా, సామాజికంగా అణచివేస్తున్నారని ధ్వజమెత్తారు. బీసీలకు జరుగుతున్న ఈ అన్యాయాన్ని అడ్డుకోలేకపోతున్న తెలంగాణకు చెందిన బీజేపీ బీసీ ఎంపీలు తక్షణమే తమ పదవులకు రాజీనామా చేయాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బీసీ సంక్షేమ సంఘం నియోజకవర్గ కన్వీనర్ పచ్చిమట్ల రవీందర్ గౌడ్, కాంగ్రెస్ నాయకులు వడ్డేపల్లి వెంకటరమణ, బూర వెంకన్న గౌడ్, ఎండి హసన్, గాజుల భగవాన్ నేత, కౌన్సిలర్లు గోపగోని శోభన్ గౌడ్, కేశవేణి రమేష్, పూదరి వరప్రసాద్, బొలిశెట్టి రాజు తదితరులు పాల్గొన్నారు.

# గర్భధారణ సమయంలో మహిళలకు వచ్చే ముఖ్యమైన సమస్యలు ఇవే.. ఎలాంటి జాగ్రత్తలు తీసుకోవాలంటే..



గర్భధారణ ప్రతి మహిళ జీవితంలో ఎంతో ఆనందకరమైన దశ. అయితే ఈ సమయంలో శరీరంలో అనేక మార్పులు చోటుచేసుకోవడంతో కొన్ని ఆరోగ్య సమస్యలు వచ్చే అవకాశం కూడా ఉంటుంది. సరైన జాగ్రత్తలు తీసుకోకపోతే ఇవి తల్లి, బిడ్డ ఆరోగ్యంపై ప్రభావం చూపిస్తాయి. అందుకే గర్భధారణ సమయంలో క్రమం తప్పని వైద్య పరీక్షలు, పోషకాహారం, ఆరోగ్యకర జీవనశైలి చాలా ముఖ్యమని నిపుణులు చెబుతున్నారు. ముఖ్యంగా రక్తహీనత, అధిక రక్తపోటు, గర్భకాల మధుమేహం వంటి సమస్యలను ముందుగానే గుర్తిస్తే ప్రమాదాలను తగ్గించే అవకాశం ఉంటుంది. ప్రతి సంవత్సరం ఇదే విషయంపై నేషనల్ సేఫ్ మదర్‌హుడ్ డేను ఈ సమయంలో నిర్వహిస్తారు. గర్భిణీల ఆరోగ్యం, మాతృ మరణాల తగ్గింపు, సురక్షిత ప్రసవాలపై అవగాహన పెంచడం ఈ కార్యక్రమం ప్రధాన ఉద్దేశ్యం. సరైన వైద్య సేవలు, గర్భధారణ సమయంలో పరీక్షలు, ప్రసవానంతర సంరక్షణ ప్రతి మహిళకు అందాలనే లక్ష్యంతో ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారు.

### గర్భస్థ సమయంలో మధుమేహం..

ఇక గర్భధారణ సమయంలో ఎక్కువగా కనిపించే సమస్యల్లో గర్భకాల మధుమేహం ఒకటి. ఈ పరిస్థితిలో రక్తంలో చక్కెర స్థాయిలు పెరుగుతాయి. దీని వల్ల శిశువు అధిక బరువుతో పుట్టే అవకాశం ఉండటంతో పాటు ప్రసవ సమయంలో సమస్యలు వస్తాయి. సంపూర్ణ ధాన్యాలు, పండ్లు, కూరగాయలు ఎక్కువగా ఉండే ఆహారం తీసుకోవడం, చక్కెర, ప్రాసెస్డ్ ఫుడ్ తగ్గించడం ద్వారా ఈ ప్రమాదాన్ని తగ్గించవచ్చు. వైద్యుల సూచనల మేరకు వ్యాయామం చేయడం కూడా ఉపయోగకరంగా ఉంటుంది. అలాగే గర్భధారణ సమయంలో అధిక రక్తపోటు లేదా ప్రీ ఎక్లాంప్సియా వంటి సమస్యలు కూడా కనిపించే అవకాశం ఉంటుంది. ఇది గర్భాశయానికి రక్తప్రసరణపై ప్రభావం చూపి ముందస్తు ప్రసవానికి దారితీస్తుంది. క్రమం తప్పకుండా ప్రీనాటల్ చెకప్‌లు చేయించుకోవడం, ఉప్పు తగ్గించడం, ఒత్తిడిని నియంత్రించడం, శారీరక కదలికలు కొనసాగించడం వంటి చర్యలు రక్తపోటును నియంత్రించడంలో సహాయపడతాయి.

### తీవ్రమయ్యే రక్తహీనత..

ముఖ్యంగా గర్భిణీల్లో రక్తహీనత సమస్య తలెత్తుతూ ఉంటుంది. శరీరంలో తగినంత ఎర్ర రక్తకణాలు లేకపోవడం వల్ల అలసట, బలహీనత, తల తిరగడం వంటి లక్షణాలు కనిపిస్తాయి. ఆకుకూరలు, పప్పులు, ఐరన్ అధికంగా ఉండే ఆహారం తీసుకోవడం ద్వారా రక్తహీనతను తగ్గించవచ్చు. అలాగే ఐరన్, ఫోలిక్ యాసిడ్ ట్యాబ్లెట్లను వైద్యుల సూచనల మేరకు తీసుకోవడం అవసరం. అదే విధంగా గర్భధారణ సమయంలో కొన్ని ఇన్‌ఫెక్షన్లు తల్లి, బిడ్డ ఆరోగ్యంపై ప్రభావం చూపిస్తాయి. ముఖ్యంగా యూరినరీ ట్రాక్ట్ ఇన్‌ఫెక్షన్లు (ఖు×), వైరల్ లేదా బ్యాక్టీరియల్ ఇన్‌ఫెక్షన్లు ప్రమాదకరంగా మారే అవకాశం ఉంటుంది. పరిశుభ్రత పాటించడం, సరైన టీకాలు వేయించుకోవడం, పాక్షికంగా వండిన ఆహారం తీసుకోకపోవడం ద్వారా ఈ సమస్యలను నివారించవచ్చు. అంతేకాకుండా గర్భిణీల్లో ముందస్తు ప్రసవం అనే సమస్య కూడా తలెత్తే అవకాశం ఉంది. 37 వారాలకు ముందే ప్రసవం ప్రారంభమైతే దాన్ని ముందస్తు ప్రసవంగా పరిగణిస్తారు. ఇలాంటి పరిస్థితుల్లో పుట్టిన శిశువులకు అభివృద్ధి సమస్యలు వచ్చే అవకాశం ఉంటుంది. ఒత్తిడి, ఇన్‌ఫెక్షన్లు, ధూమపానం, మద్యం వంటి అలవాట్లు దీనికి కారణమవుతాయి. ఆరోగ్యకర జీవనశైలి పాటించడం, వైద్యుల సూచనలు కచ్చితంగా అనుసరించడం ద్వారా ప్రమాదాన్ని తగ్గించవచ్చు.

### గర్భస్రావం జరిగే ప్రమాదం..

వీటితో పాటు గర్భధారణ ప్రారంభ దశలో గర్భస్రావం జరగడం కూడా చాలామందిలో ఆందోళన కలిగించే అంశం. అన్ని సందర్భాల్లో దీన్ని పూర్తిగా నివారించడం సాధ్యం కాకపోయినా, ఆరోగ్యకర జీవనశైలి పాటించడం ద్వారా ప్రమాదాన్ని కొంతవరకు తగ్గించవచ్చు. హానికర పదార్థాలకు దూరంగా ఉండటం, దీర్ఘకాలిక వ్యాధులను నియంత్రణలో ఉంచడం, సరైన విశ్రాంతి తీసుకోవడం చాలా అవసరం. ఆరోగ్య నిపుణుల అభిప్రాయం ప్రకారం ప్రస్తుతం అధిక వయస్సులో గర్భధారణ, ఊబకాయం వంటి కారణాల వల్ల గర్భధారణ సమస్యలు పెరుగుతున్నాయి. అయినప్పటికీ సరైన వైద్య పర్యవేక్షణ, క్రమం తప్పని పరీక్షలు, ఆరోగ్యకర జీవనశైలి ద్వారా చాలా సమస్యలను నియంత్రించవచ్చని చెబుతున్నారు.



# రోజంతా ఎల్లప్పుడూ అలసటగా అనిపించే మహిళలు.. ఇలా చేయాలి..

ఉదయం నిద్రలేచినప్పటి నుంచే అలసటగా అనిపించడం, రోజంతా నీరసంగా ఉండటం, ఏ పని చేసినా త్వరగా శక్తి తగ్గిపోవడం వంటి సమస్యలను చాలామంది మహిళలు సాధారణంగా తీసుకుంటుంటారు. ఇంటి పనులు, ఉద్యోగ ఒత్తిడి, నిద్రలేమి కారణంగానే ఇలా జరుగుతుందని భావిస్తారు. అయితే నిరంతర అలసట వెనుక శరీరంలో జరుగుతున్న కొన్ని ముఖ్యమైన మార్పులు కారణమై ఉండొచ్చని ఆరోగ్య నిపుణులు హెచ్చరిస్తున్నారు. ముఖ్యంగా ఐరన్ లోపం, హార్మోన్ల అసమతుల్యత, థైరాయిడ్ సమస్యలు, ఒత్తిడి వంటి అంశాలు మహిళల శక్తిస్థాయిలపై తీవ్ర ప్రభావం చూపుతాయని చెబుతున్నారు. శరీరానికి అవసరమైన ఆక్సిజన్‌ను కణాలకు చేరవేయడంలో ఐరన్ కీలక పాత్ర పోషిస్తుంది. ఐరన్ తక్కువగా ఉన్నప్పుడు హిమోగ్లోబిన్ స్థాయిలు పడిపోతాయి. దీంతో అలసట, బలహీనత, తల తిరగడం, శ్వాస తీసుకోవడంలో ఇబ్బంది, ఏకాగ్రత తగ్గడం వంటి సమస్యలు కనిపిస్తాయి. ముఖ్యంగా భారతదేశంలో మహిళల్లో రక్తహీనత సమస్య ఎక్కువగా ఉందని ఆరోగ్య సర్వేలు చెబుతున్నాయి. తక్కువ స్థాయి ఐరన్ లోపం ఉన్నప్పటికీ అలసట తీవ్రంగా అనిపించే అవకాశం ఉందని నిపుణులు చెబుతున్నారు.

### గుర్తించడం కష్టమే..

మహిళల్లో నెలసరి సమయంలో రక్తనష్టం జరగడం, గర్భధారణ సమయంలో పోషక అవసరాలు పెరగడం, ఐరన్ అధికంగా ఉన్న ఆహారం తక్కువగా తీసుకోవడం వంటి కారణాల వల్ల ఐరన్ లోపం ఎక్కువగా కనిపిస్తుంది. అందుకే క్రమం తప్పకుండా హిమోగ్లోబిన్ పరీక్షలు చేయించుకోవడం అవసరమని సూచిస్తున్నారు. హార్మోన్లు కూడా మహిళల శక్తి స్థాయిలపై ప్రత్యక్ష ప్రభావం చూపుతాయి. నెలసరి చక్రంలో ఈస్ట్రోజెన్, ప్రొజెస్టెరాన్ హార్మోన్ల మార్పుల వల్ల అలసట, చిరాకు, నిద్రలేమి, ఏకాగ్రత లోపం వంటి సమస్యలు వస్తాయి. ముఖ్యంగా పీరియడ్స్‌కు ముందు ఈ లక్షణాలు మరింత ఎక్కువగా కనిపిస్తాయని నిపుణులు చెబుతున్నారు. అలాగే థైరాయిడ్ గ్రంథి పనితీరు తగ్గినప్పుడు కూడా శరీరంలో మెటబాలిజం నెమ్మదిస్తుంది. దీనివల్ల అలసట, బరువు పెరగడం, చలి ఎక్కువగా అనిపించడం, ఆలోచనా శక్తి మందగించడం వంటి సమస్యలు వస్తాయి. హైపోథైరాయిడిజం మహిళల్లో ఎక్కువగా కనిపిస్తున్నప్పటికీ ప్రారంభ దశలో లక్షణాలు సాధారణ అలసటలా ఉండటంతో చాలామంది గుర్తించలేకపోతున్నారు.

### ఒత్తిడి అధికంగా ఉంటే..

ఒత్తిడి కూడా మహిళల ఆరోగ్యంపై తీవ్ర ప్రభావం చూపుతుంది. ఎక్కువకాలం మానసిక ఒత్తిడిలో ఉంటే కార్టిసోల్ హార్మోన్ స్థాయిలు పెరిగి నిద్ర చక్రాన్ని దెబ్బతీస్తాయి. సరిపడా నిద్రపోయినా అలసట తగ్గకపోవడం, రోజంతా శక్తిలేకపోవడం వంటి సమస్యలు దీనివల్ల వస్తాయి. ఐరన్ లోపం, హార్మోన్ల అసమతుల్యత ఒకదానితో ఒకటి సంబంధం కలిగి ఉంటాయని నిపుణులు చెబుతున్నారు. అధిక రక్తస్రావం వల్ల ఐరన్ నిల్వలు తగ్గిపోతాయి. మరోవైపు హార్మోన్ల మార్పులు ఆకలి, జీర్ణక్రియ, పోషకాల శోషణపై ప్రభావం చూపుతాయి. దీంతో అలసట మరింత పెరిగే అవకాశం ఉంటుంది. జీవనశైలి కూడా అలసటకు ప్రధాన కారణంగా మారుతోంది. సమయానికి ఆహారం తీసుకోకపోవడం, ఆకుకూరలు, పప్పులు, ప్రోటీన్ అధికంగా ఉన్న ఆహారం తక్కువగా తీసుకోవడం, వ్యాయామం లేకపోవడం, సరైన నిద్ర లేకపోవడం వంటి అలవాట్లు శరీర శక్తిని తగ్గిస్తాయని నిపుణులు చెబుతున్నారు.

### ఈ సూచనలు పాటించాలి..

నిరంతర అలసటను తగ్గించడానికి క్రమం తప్పకుండా ఆరోగ్య పరీక్షలు చేయించుకోవడం, ఐరన్, థైరాయిడ్ స్థాయిలను పరిశీలించడం, సమతుల ఆహారం తీసుకోవడం, ఒత్తిడిని నియంత్రించడం, సరైన నిద్రపోవడం చాలా ముఖ్యమని సూచిస్తున్నారు. వైద్యుల సలహా లేకుండా సప్లిమెంట్లు తీసుకోవద్దని హెచ్చరిస్తున్నారు. నిరంతర అలసటను సాధారణ సమస్యగా తీసుకోవడం సరైంది కాదని ఇది శరీరం ఇచ్చే హెచ్చరిక సంకేతంగా భావించాలని నిపుణులు చెబుతున్నారు. సరైన సమయంలో కారణాన్ని గుర్తించి చికిత్స తీసుకుంటే దీర్ఘకాలిక ఆరోగ్య సమస్యలను నివారించడంతోపాటు జీవన నాణ్యతను మెరుగుపరచుకోవచ్చని వారు సూచిస్తున్నారు.

EDITED, PRINTED PUBLISHED AND OWNED BY YAMSANI SHIVA KUMAR, PRINTED AT SRI BALAJI PRINTING PRESS, H.NO : 4-4-85, KARIMNAGAR-504001 DISTRICT TELANGANA PUBLISHED AT H.NO:6-2-7A, HANMANWADA, JAGITYAL, VIL & MDL.DIST.KARIMNAGAR 506327 EDITOR : YAMSANI SHIVA KUMAR RNI NO: TELTEL/2014/55206, CELL NO: 79-89867251 Email: janathadaily@gmail.com